RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి : 13 సంచిక : 263 మంగళవారం, ఫిబ్రవరి 10 2026, పేజీలు - 8 వెల : 3/-




## మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ నేతలు గెలిస్తే వాళ్లు

# అభివృద్ధి చేస్తారా?

**హైదరాబాద్ :** భవిష్యత్‌ను ఆలోచించుకొని మున్సిపల్ ఎన్నికల్లో ఓటు వేయా లని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. జూబ్లీహిల్స్ నివాసంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. మున్సిపల్ ఎన్ని కల్లో త్రిముఖ పోరు జరుగుతుందని తెలిపారు. 12 ఏళ్లుగా కేంద్రంలో ఉన్న బీజేపీ తెలంగాణకు ఏమైనా ప్రాజెక్టులు మంజూరు చేశారా? అడిగారు. పాలమూరు-రంగారెడ్డిని జాతీయ ప్రాజెక్టుగా చేస్తామని మోదీనే స్వయంగా హామీ ఇచ్చా రని గుర్తు చేశారు. హామీలు అమలు గురించి చెప్పట్లేదని, మోదీ ని చూసి ఓటేయాలని బీజేపీ నేతలు అడుగుతున్నారని అన్నారు. బండి సంజయ్ మాటమార్చారు : మున్సిపల్ ఎన్నికల్లో ప్రచారానికి వచ్చిన మహారాష్ట్ర సీఎం ఫడణవీస్ మనల్ని అవమానించారని, మనల్ని అవమానించి తర్వాత ఓటు వేయాలని ఫడణవీస్ కోరారని, వరదల్లో నీటమునిగిన వస్తువులన్నీ తిరిగిస్తామని జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బండి సంజయ్ హామీ ఇచ్చారని, కేంద్రం నుంచి నిధులు తెచ్చి వస్తువులన్నీ తిరిగిస్తామని బండి సంజయ్ ప్రకటించారని వెల్లడించారు. బండి సంజయ్ హామీలను నమ్మి జీహెచ్ఎంసీలో 50 మంది బీజేపీ కార్పొరేటర్లను గెలిపించారని, ఎన్నికలయ్యాక అడిగితే వస్తువులకు బీమా ఉంటుందని బండి సంజయ్ మాటమార్చారని విమర్శించారు. బీమా డబ్బులు వచ్చేదానికి బండి సంజయ్ రికమెండేషన్ ఎందుకో? ప్రశ్నించారు. బండి సంజయ్ మాటలు సత్రం భోజనానికి పెద్దారెడ్డి రికమెండేషన్ అన్నట్లుందని ఎద్దేవా చేశారు."2014-19 వరకు రాజ్యసభలో



బీజేపీకి మెజార్టీ లేదు. 2014-19 వరకు రాజ్యసభలో ప్రతి బిల్లుకు మద్దతు ఇచ్చారు. ప్రజలకు వ్యతిరేకంగా కేంద్రం తెచ్చిన చట్టాలను బీఆర్ఎస్ ప్రశంసించింది. నరేంద్ర మోదీ ప్రేమలో అమరత్వం పొందుతానని గతంలో కేసీఆర్ చెప్పారు. కాళేశ్వరంలో రూ.లక్ష కోట్లు అవినీతి జరిగిందని బీజేపీ నేతలు చెప్పారు. మీకు చేతగాకపోతే మాకు అప్పగించండి 48 గంటల్లో అరెస్టు చేస్తామని కిషన్‌రెడ్డి అన్నారు. కాళేశ్వరం అవినీతి కేసును సీబీఐకి అప్పగించి ఆర్నెళ్లు అవుతుంది. కాళేశ్వరం అవినీతి కేసులో ఇప్పటివరకు ఒక్కరినీ విచారణకు పిలవలేదు." - రేవంత్ రెడ్డి, సీఎంప్రాజెక్టును మోదీ ఒత్తిడి చేసి ఏపీకి తరలించారు : ఎన్నికలొచ్చాక మళ్లీ కేంద్రం నిధులు తెస్తామని కిషన్‌రెడ్డి చెబుతున్నారని, తెలంగాణకు లక్షల కోట్లు ఇచ్చామని బీజేపీ నేతలు చెబుతున్నారని, బీజేపీ నేతల ప్రకటనపై సీఎస్‌ను అడిగానని, మనం రూపాయి చెల్లిస్తే కేంద్రం 42 పైసలు ఇస్తుందని చెప్పారని సీఎం తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలకు బీజేపీ తీవ్ర అన్యాయం చేస్తుందని, బిహార్ ఒక్క రూపాయి పన్ను చెల్లిస్తే రూ. 6.16పైసలు కేంద్రం తిరిగి చెల్లిస్తుందని విమర్శించారు. తెలంగాణకు అన్యాయం జరుగుతున్నప్పుడు ఏరోజైనా కిషన్‌రెడ్డి, బండి సంజయ్ మాట్లాడారా? నిలదీశారు.మనకు అదనంగా ఇవ్వాల్సిన అవసరం లేదని, మనం చెల్లించిన నిధులు తిరిగిస్తే చాలని అన్నారు. కేంద్రానికి వచ్చే పన్నుల్లో దక్షిణాది రాష్ట్రాలే 40 శాతానికి పైగా చెల్లిస్తున్నాయని, మన రాష్ట్రానికి వచ్చిన ఐటీఐఆర్ ప్రాజెక్టును రద్దు చేశారని, హైదరాబాద్‌కు వచ్చిన సెమీకండక్టర్ ప్రాజెక్టును మోదీ ఒత్తిడి చేసి ఏపీకి తరలించారని, కేంద్రం తన విచక్షణను ఉపయోగించి చేయాల్సిన పనులను తెలంగాణకు ఇవ్వలేదని ఆరోపించారు. కుంభమేళాకు వేల కోట్లు నిధులు ఇస్తారని, తెలంగాణలో జరిగే సమ్మక్క-సారక్క జాతరకు, గోదావరి పుష్కరాలకు నిధులు ఇవ్వరని, తెలంగాణకు కేంద్రం ల ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చిందని కిషన్‌రెడ్డి చెప్పగలరా? ప్రశ్నించారు.

## ఏ అవసరం ఉన్నా

# అండగా నిలుస్తా

**ఖమ్మం, ఫిబ్రవరి 9:** ఖమ్మం జిల్లాలోని మధిర మున్సిపాలిటీలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క భారీ రోడ్ షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయ న మధిర పట్టణ అభివృద్ధిపై కీలక వ్యాఖ్య లు చేశారు. గత 10 సంవత్స రాలుగా మధిర మున్సిపాలిటీలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదన్నారు. ప్రజల ఆశీస్సు లు, సహకారంతో మధిర మున్సిపా



లిటీలోని అన్ని వార్డులను కైవసం చేసుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.మధిర పట్టణ రూపురేఖలను పూర్తిగా మార్చే బాధ్యత తనదేనని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. మధిరలో అండర్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని, హైదరాబాద్ తరహాలో మోడరన్ మహాప్రస్థానం శ్మశాన వాటిక నిర్మాణానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. మధిరకు కావాల్సింది రాజకీయాలు కాదని, కేవలం అభివృద్ధి మాత్రమేనని భట్టి విక్రమార్క ఉద్ఘాటించారు. అభ్యర్థుల గెలుపు రాజకీయాల కోసం కాదని.. అభివృద్ధి కోసమే అని చెప్పారు. అన్ని వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్-టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.డబ్బు ప్రధానం కాదని.. అభివృద్దే ప్రధానమని, వ్యక్తులకన్నా వ్యవస్థలే ముఖ్యమని డిప్యూటీ సీఎం వివరించారు. మధిర మున్సిపాలిటీని రాష్ట్రానికి మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ఆయన హామీ ఇచ్చారు. ఏ అవసరం ఉన్నా ప్రజలందరికీ అండగా నిలుస్తానని చెప్పారు. విజ్ఞులైన ప్రతి ఒక్కరూ మధిర అభివృద్ధిపై తమ ఆలోచనలు పంచుకోవాలని కోరారు. మహిళలను వడ్డీలేని రుణాలతో స్వయం ఉపాధి వ్యాపారస్తులుగా తీర్చిదిద్దుతామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# ఓటుకు నోటు కేసు

# సాక్ష్యాలను కాల్చేశారు

**జయశంకర్ భూపాలపల్లి, ఫిబ్రవరి 9:** సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. నాంపల్లి ఫోరెన్సిక్ ల్యాబ్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో ఓటుకు నోటు కేసు సాక్ష్యాలను కాల్చేశారని ఆరోపించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కేటీఆర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. అనుచిత వ్యాఖ్యలు చేసే సీఎం రేవంత్‌రెడ్డికి పోలింగ్ కేంద్రంలోనే బుద్ధి చెప్పాలని అన్నారు. 420 హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేశారని ధ్వజమెత్తారు. భూపాలపల్లి సింగరేణిని ఆగం చేసేందుకు చూస్తున్నారని ఆరోపణలు చేశారు. తులం బంగారం, రూ.4వేల పెన్షన్ వచ్చినోళ్లు కాంగ్రెస్‌కు ఓటేయాలని అన్నారు. కేసీఆర్ పథకాలు తీసుకుంటున్న వాళ్లు బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఇవ్వాళ, రేపు మద్యం, డబ్బులు పంచి ఓట్లు వేయించుకోవాలని చూస్తారని ఎద్దేవా చేశారు. మరోసారి మోసపోయి భస్మాసుర చేయి లాంటి కాంగ్రెస్‌కు ఓటు వేయొద్దని సూచించారు. బీజేపీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధిని పట్టించుకోలేదని ఆగ్రహించారు. 12ఏళ్లలో తెలంగాణకు బీజేపీ నయాపైసా పనిచేయలేదని ఫైర్ అయ్యారు.కేటీఆర్ పర్యటనలో ఉద్రిక్తత..జయశంకర్ భూపాలపల్లిలో మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి కేటీఆర్ వచ్చారు. ఆయన పర్యటనలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. కేటీఆర్ కార్నర్ మీటింగ్ సందర్భంగా సామాజిక కార్యకర్త,



దివంగత రాజలింగమూర్తి ఫ్లెక్సీ తొలగించారు. కేటీఆర్ కార్నర్ మీటింగ్ నేపథ్యంలో రాజలింగమూర్తి ఫ్లెక్సీ తొలగింపుపై బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. త?మ తండ్రి ఫ్లెక్సీని కావాలనే బీఆర్ఎస్ నేతలు తొలగించారంటూ రాజలింగమూర్తి కుమార్తె ఆరోపించారు. ఈ క్రమంలో రాజలింగమూర్తి కుమార్తె రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. మా నాన్నను బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, గండ్ర వెంకటరమణారెడ్డి, హరిబాబు కలిసి హత్య చేశారని ఆమె ఆరోపించారు.

### సైబర్ నేరగాళ్ల వేధింపులు తాళలేక

## వ్యక్తి ఆత్మహత్య

**ములుగు, ఫిబ్రవరి 9, :** సైబర్ నేరగాళ్ల వేధింపులు ఒక నిండు ప్రాణాన్ని బలిగొన్నాయి. మూడు రోజులుగా సాగుతున్న మానసిక వేధింపులను తట్టుకోలేక ములుగు జిల్లా వెంకటాపురం మండలం తిప్పాపురం గ్రామానికి చెందిన కోరం రామారావు అనే వ్యక్తి బలవన్మ రణానికి పాల్పడ్డారు.మృతుడు రామారావు రాసిన సూసైడ్ నోట్ ప్రకారం, సైబర్ నేర గాళ్లు ఆయన ఫోన్‌ను హ్యాక్ చేశారు. గత మూడు రోజులుగా నిరంతరం ఫోన్ చేస్తూ, మానసిక ఒత్తిడికి గురిచేస్తూ వేధింపులకు పాల్పడ్డారు. ఈ వేధింపులు భరించలేక రామారావు గడ్డి మందు తాగి ఆత్మహ త్యాయత్నం చేశారు. కుటుంబ సభ్యులు వెంటనే ఆయన్ను ఆస్పత్రికి తరలించి చికిత్స అందించినప్పటికీ.. పరిస్థితి విషమిం చడంతో రామారావు మృతి చెందారు. చనిపోయే ముందు రామారావు రాసిన నోటు ఇప్పుడు కలకలం రేపుతోంది. తన వ్యక్తిగత సమాచారాన్ని దొంగిలించి, ఫోన్ హ్యాక్ చేసి వేధిస్తున్నట్లు పేర్కొన్నారు. తన ప్రాణం పోవడానికి కారణమైన సైబర్ నేరగాళ్లపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆవేదనతో నోటులో కోరారు. రామారావు మృతితో తిప్పాపురం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## మున్సిపల్ ఎన్నికల ప్రచార

# పర్వం ముగిసింది

### - తాయిలాల పంపిణీ జోరందుకుంది!

**హైదరాబాద్ :** పురపోరులో ఎన్నికల ప్రచార పర్వం ముగిసింది. నగదు, మద్యం, తాయిలాల పంపిణీ జోరందుకుంది. మరోవైపు పోలీసులు, ఎన్నికల బృందాలు మరింత అప్రమత్తమయ్యాయి. పోలింగ్‌కు రాష్ట్ర ఎన్నికల సంఘం తుది సన్నాహాలు చేస్తోంది. పోలింగ్ సిబ్బంది, పోలీసు అధికారులతో ఎస్ఈసీ రాణికుముదిని వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఓట్ల లెక్కింపు



ముగిసే వరకు పకడ్బందీగా వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు. ఇప్పటికే 14మంది పోటీ లేకుండా ఎన్నిక కాగా 12,930 మంది భవితవ్యం తేలనుంది. రాష్ట్రవ్యాప్తంగా 2982 వార్డుల్లో ఓట్లు వేసేందుకు 8, 203 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు.జోరందుకున్న తాయిలాల పంపిణీ : పురపాలక సంఘాలు, నగర పాలక సంస్థల్లో సాయంత్రం ప్రచారం ముగియడంతో తాయిలాల పంపిణీ జోరందుకుంది. దీంతో పోలీసులు, ఎన్నికల యంత్రాంగం అప్రమత్తమైంది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని పోలింగ్ సిబ్బంది, పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పోలింగ్‌తో పాటు ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. గత నెల 27న ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత ఇప్పటికే పోలీసులు 2 కోట్ల రూపాయలకు పైగా సొత్తు జప్తు చేశారు. నగలు, నగదు, మద్యం, మత్తుపదార్థాలు, ట్యాబ్‌లు, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు..

# సెషెల్స్‌కు భారత్ భారీ ఆర్థిక చేయూత

- రూ.1500 కోట్ల స్పెషల్ ప్యాకేజీ ప్రకటించిన మోదీ
- సామాజిక గృహ నిర్మాణం, ఆరోగ్యం, రక్షణ, సముద్ర భద్రతకు నిధులు
- కొలంబో సెక్యూరిటీ కాన్‌క్లేవ్‌లో పూర్తి సభ్యత్వం పొందిన సెషెల్స్
- బ్లూ ఎకానమీ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, పునరుత్పాదక శక్తిలో సహకారం విస్తరణ

**న్యూ ఢిల్లీ :** హిందూ మహాసముద్ర ప్రాంత ంలో వ్యూహాత్మకంగా కీలకమైన సెషెల్స్‌కు భారత్ భారీ ఆర్థిక సహాయాన్ని ప్రకటిం చింది. ప్రధాని నరేంద్ర మోదీ, సెషెల్స్ అధ్యక్షుడు పాట్రిక్ హెర్మినీ మధ్య ఢిల్లీలో జరిగిన ద్వైపాక్షిక చర్చల అనంతరం 175 మిలియన్ అమెరికన్ డాలర్ల ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని ప్రకటించారు. ఆ నిధులతో సెషెల్స్‌లో అభివృద్ధి, భద్రత, మౌలిక సదుపాయాల రంగాల్లో కీలక ప్రాజెక్టులు చేపట్టనున్నారు.ఆరు రోజుల భారత పర్యటనలో భాగంగా హెర్మినీ మోదీతో



సోమవారం మధ్యాహ్నం విస్తృతంగా చర్చలు జరిపారు. ఈ సందర్భంగా వాణిజ్యం, ఆర్థికాభివృద్ధి, సముద్ర భద్రత, సస్టైనబిలిటీ, వాతావరణ మార్పులకు అనుగుణ చర్యలు వంటి అంశాల్లో సహకారాన్ని పెంచుకోవాలని ఇరు దేశాలు నిర్ణయించాయి. సెషెల్స్ భారత్‌కు కీలక సముద్ర పొరుగుదేశమని ప్రధాని పేర్కొన్నారు.భారత్- సెషెల్స్ బంధం భౌగోళిక సంబంధమే కాదు, చరిత్ర, విశ్వాసం, భవిష్యత్ దృష్టితో కూడిన భాగస్వామ్యం. సెషెల్స్ అవసరాల ప్రకారం అభివృద్ధి సహకారం అందిస్తున్నాం" అని మోదీ తెలిపారు. ప్రకటించిన 175 మిలియన్ డాలర్ల ప్యాకేజీ ద్వారా సామాజిక గృహ నిర్మాణం, ఈ-మొబిలిటీ, వృత్తి శిక్షణ, ఆరోగ్య సేవలు, రక్షణ, సముద్ర భద్రత రంగాల్లో ప్రాజెక్టులు అమలు చేయనున్నట్లు చెప్పారు.

## హార్వర్డ్‌కు పోయినా

# రేవంత్‌రెడ్డి భాష మారదు

**సిద్దిపేట, ఫిబ్రవరి 9, :** సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌రెడ్డి జాబ్ క్యాలెం డర్ ఇవ్వట్లేదు కానీ.. స్కాం క్యాలెండర్ మాత్రం ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ సర్కార్‌లో నెలకో కుంభకోణం వెలుగు చూస్తోందని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి అమెరికాలోని హార్వర్డ్ యూనివర్సిటీకి పోయినా, అంతరిక్షానికి పోయినా ఆయన భాష మారదని సెటైర్లు గుప్పించారు. దుబ్బాకలో హరీశ్‌రావు,



ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు ప్రసంగించారు.రేవంత్‌రెడ్డి పాలనలో అభివృద్ధి శూన్యం.రేవంత్‌రెడ్డి రెండున్నరేళ్ల పాలనలో అభివృద్ధి శూన్యమని హరీశ్‌రావు విమర్శలు చేశారు. 420 హామీలు ఇచ్చి రెండున్నరేళు అయిందని.. ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేశారా అని ప్రశ్నించారు. ఒక్క బసు ఫ్రీ ఇచ్చారని... కానీ మగవాళ్లకు డబుల్ రేట్ చేశారని ధ్వజమెత్తారు. తాను పొడుగు ఉన్నానని, ఇంగ్లీష్ వస్తదని మాజీమంత్రి కేటీఆర్‌ను ఇంగ్లీష్ రాని రేవంత్‌రెడ్డి తిడుతున్నారని దెప్పిపొడిచారు. కాంగ్రెస్ సర్కార్‌లో రెండుసార్లు రైతుబంధు ఇచ్చి.. మరో రెండుసార్లు రైతుబంధు ఎగ్గొట్టారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ హయాంలో ఇచ్చిన హామీలను రేవంత్‌రెడ్డి బంద్ చేసిందు తప్ప.. కొత్తవి ఏమన్నా అమలు చేశారా అని ప్రశ్నించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం తీసుకురావడమే కేసీఆర్ చేసిన తప్పు అని ప్రశ్నించారు. దేవుడిని మోసం చేసిన రేవంత్‌రెడ్డి ప్రజలను కూడా మోసం చేస్తారని ఎద్దేవా చేశారు.నీళ్లివ్వకపోతే కొట్లాడుతాం..రేవంత్‌రెడ్డి ఉమ్మడి మెదక్ జిల్లాకు మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి ఎందుకు రావడం లేదంటే.. ఇక్కడ తాను ఉన్నానని, కాంగ్రెస్‌కి ఒక్క సీటు కూడా రాదని ఇక్కడకు రావట్లేదని హరీశ్‌రావు విమర్శలు చేశారు.

## ఏపీలో అసెంబ్లీ నియోజకవర్గాలకు ర్యాంకులు

# మొదటి స్థానం



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో నూతన సంస్కరణలు తీసుకు వస్తున్నారు. ప్రభుత్వ పాలనలో సాంకేతికత వినియోగానికి పెద్దపీట వేస్తున్న చంద్రబాబు.. అదే టెక్నాలజీ సాయంతో క్షేత్రస్థాయిలో ఏం జరుగుతోందనే దానిపై ఎప్పటికప్పుడు వివరాలు తెప్పించు కుంటున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుతో పాటుగా సంక్షేమ పథకాల లబ్ధి ప్రజలకు ఏ మేరకు చేరుతోంది.. ప్రజలలో సంతృప్త స్థాయి ఎంతమేరకు ఉందనే దానిపై చంద్ర బాబు ఎప్పటికప్పుడు వివరాలు తెప్పించుకుంటూ ఉంటారు.అలాగే ఎమ్మెల్యేల పనితీరుపైనా.. నియో జకవర్గంలో ప్రజలకు, కార్యకర్తలకు ఎంత మేరకు అందుబాటులో ఉంటున్నారనే దానిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉంటుంది. పర్యవేక్షణ మాత్రమే కాదు.. వెనుకబడిన ఎమ్మెల్యేలకు సూచ నలు, మందలింపులు కూడా ఉంటాయి. ఇటీవలే ఎమ్మెల్యేలతో ముఖాముఖి సమావేశాలు కూడా నిర్వహించారు చంద్రబాబు.. ఎమ్మెల్యేలుగా గెలుపొందిన వారిలో ఎక్కువమంది తొలిసారిగా శాసన సభ్యులైన వారే ఉన్న కారణంగా.. వారికి ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు అందిస్తూ వస్తున్నారు.తాజాగా ఏపీ ప్రభుత్వం నియోజకవర్గాలకు ర్యాంకులు కేటాయించింది. రాష్ట్రంలో 175 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా.. వివిధ అంశాలను ప్రాతిప దికన తీసుకుని నియోజకవర్గాలకు ర్యాం కులు కేటాయించారు. ప్రతి నియోజకవర్గానికి మార్కుల తో పాటుగా..ఏ,బీ, దీ గ్రేడ లలుగా అసెంబ్లీ నియోజకవర్గాలను విభజించారు. శాసనసభ్యుల పనితీరు, ప్రభుత్వ పథకాల అమలు, ఫైళ్ల పోలిస్తే ప్రస్తుత పరిస్థితులు దికగా తీసుకుని నియోజ కవర్గాలలో క్షేత్రస్థాయిలో సర్వేలు నిర్వహించారు. ఈ సర్వేల వివరాలను తాజాగా వెల్లడించారు.

# ఆహారం ఆకలిని మాత్రమే తీరుస్తుంది ... విద్య జీవితాన్ని మార్చుతుంది '

**- యునైటెడ్ హెల్పింగ్ హాండ్స్ 369 సేవ సంస్థ వ్యవస్థాపకుడు ఎస్ ఎల్ రాజేష్**

**- మొదటిసారిగా హైదరాబాద్ నాగోల్‌లో ఘనంగా యునైటెడ్ హెల్పింగ్ హాండ్స్ 369 -- 17వ వార్షికోత్సవ వేడుకలు**













నాగోల్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.....
సమాజంలో పేదరికం కారణంగా ఏ ఒక్క విద్యార్థి కూడా విద్యకు దూరం కాకూడదనే దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్న యునైటెడ్ హెల్పింగ్ హాండ్స్ 369 సేవా సంస్థ 17వ వార్షికోత్సవ వేడుకలను హైదరాబాద్ నగరంలోని నాగోల్ ప్రాంతంలో ఆదివారం ఘనంగా నిర్వహించింది. ఈ సేవా సంస్థను ఎస్ ఎల్ రాజేష్ 2009 జూన్ 3న విశాఖపట్నంలో ఒక్కరి సేవా సంకల్పంతో స్థాపించారు. ప్రారంభ దశలో ఆకలితో అలమటిస్తున్న వారికి ఆహార దానం చేయడం ద్వారా సేవలను ప్రారంభించిన ఈ సంస్థ,
"ఆహారం ఆకలిని మాత్రమే తీరుస్తుంది... విద్య జీవితాన్ని మార్చుతుంది"అనే భావనతో పేదరికం కారణంగా విద్య మధ్యలో ఆగిపోకుండా ఉండేలా విద్యా సహాయ కార్యక్రమాల వైపు తన సేవా ప్రయాణాన్ని విస్తరించింది.
ఒక్కరి సంకల్పం నుంచి 40 మంది దాతల సేవా బలగంగా
ఒక్కరి ఆలోచనతో ప్రారంభమైన యునైటెడ్ హెల్పింగ్ హాండ్స్ 369 సంస్థ నేడు 40 మంది దాతల సహకారంతో వందలాది పేద విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలిచిందని సంస్థ వ్యవస్థాపకులు ఎస్ ఎల్ రాజేష్ తెలిపారు. ప్రస్తుతం విశాఖపట్నంలో 51 మంది విద్యార్థులకు, హైదరాబాద్‌లో 36 మంది విద్యార్థులకు నిరంతరంగా విద్యా సహాయం అందిస్తూ వారి చదువులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.పారదర్శకతే సంస్థ ప్రధాన బలం
సంస్థ కార్యకలాపాల్లో పూర్తి పారదర్శకత పాటించడమే తమ ప్రధాన బలమని రాజేష్ వివరించారు. దాతలందరితో కలిసి ప్రత్యేక సందేశ సమూహాన్ని ఏర్పాటు చేసి, విరాళాల రూపంలో వచ్చిన ప్రతి రూపాయి వివరాలను లెక్కలతో సహా ఎప్పటికప్పుడు తెలియజేస్తున్నామని చెప్పారు. అలాగే సంస్థ పేరుతో ప్రత్యేక బ్యాంకు ఖాతాను నిర్వహిస్తూ, అందులోకి వచ్చిన నిధులన్నింటినీ అదే ఖాతా ద్వారా ఖర్చు చేసి, ఖర్చుల వివరాలను దాతలకు నిరంతరం తెలియజేస్తూ నమ్మకంగా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని తెలిపారు.
తెలంగాణలో తొలిసారి వార్షికోత్సవ వేడుకలు
గత 16 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిరంతర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వార్షికోత్సవాలను జరుపుకున్న ఈ సంస్థ, 17వ వార్షికోత్సవాన్ని తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలో, హైదరాబాద్ నగరంలోని నాగోల్ ప్రాంతంలో నిర్వహించడం విశేషమని నిర్వాహకులు పేర్కొన్నారు.
ముఖ్య అతిథుల సమక్షంలో వేడుకలు
ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎన్ ఎస్ పి ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వ్యవస్థాపకులు సానా నారాయణ రెడ్డి హాజరయ్యారు. ప్రత్యేక అతిథిగా సినీ రంగానికి చెందిన వస్త్ర రూపకర్త నిహారికా రెడ్డి పాల్గొన్నారు. గౌరవ అతిథులుగా నంబర్ మాల్, వాయుం ఎనర్జీస్ సంస్థ వ్యవస్థాపకులు కిరణ్ కుమార్, నిర్మల జ్యోతి, అలాగే ఎన్ ఎస్ పి సంస్థ సీనియర్ డైరెక్టర్ ముస్కు లింగ రెడ్డి హాజరై కార్యక్రమానికి విశిష్టతను చేకూర్చారు.విద్యార్థులకు ప్రశంసాపత్రాలు -- దాతలకు ఘన సత్కారంఈ సందర్భంగా విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేసి వారి ప్రతిభను ప్రోత్సహించారు. సేవా కార్యక్రమాల్లో భాగస్వాములైన దాతలు, స్వచ్ఛంద సేవకులు, వాలంటీర్లకు నిర్వాహకులు ఘనంగా సత్కారం చేసి కృతజ్ఞతలు తెలిపారు. దాతలతో ప్రత్యక్ష భేటీ కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు.
సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణ
వేడుకల సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు హాజరైన వారిని విశేషంగా ఆకట్టుకున్నాయి. అలాగే విద్య యొక్క ప్రాముఖ్యతను, తమ జీవితాల్లో విద్య తీసుకొచ్చిన మార్పును విద్యార్థులు ఉపన్యాసాల రూపంలో వివరించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.విద్యే సమాజ మార్పుకు పునాది
మొత్తంగా ఈ 17వ వార్షికోత్సవ వేడుకలు, విద్య ద్వారానే సమాజంలో సానుకూల మార్పు సాధ్యమవుతుందనే సందేశాన్ని బలంగా చాటుతూ, యునైటెడ్ హెల్పింగ్ హాండ్స్ 369 సంస్థ సేవా ప్రయాణానికి మరో కీలక మైలురాయిగా నిలిచాయి

# మున్సిపల్ ఎన్నికల పక్రియ సాఫీగా జరగాలి

**- జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ రాహుల్ రాజ్**



**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి( ఆంజనేయులు)**
సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా ఎన్నికల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. జిల్లాలో జరుగనున్న నాలుగు మున్సిపాలిటీ ఎన్నికలు సాఫీగా జరగాలనన్నారుఏవైనా ఎన్నికల నిర్వహణ పనులు పూర్తి కాకపోతే ఈ రోజు పూర్తి చేసి,రేపు ఉదయం 9 గంటల వరకు ఎన్నికల సిబ్బంది డిస్ట్రిబ్యూషన్ కేంద్రాశీలో రిపోర్ట్ చేయాలన్నారు.ఎన్నికల సిబ్బందికి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో తగినన్ని కౌంటర్లు ఏర్పాటు చేసి మార్గనిర్దేశనం చేయాలన్నారు.ఆర్వోలు, జోనల్ అధికారులు ఎన్నికల వస్తూ సామాగ్రిని పరిశీలించుకొని,పోలీస్ సంబంధిత ఎస్కార్ట్ వాహనం తో పోలింగ్ కేంద్రాలకు బయలుదేరాలన్నారు.పోలింగ్ కేంద్రాలకు వెళ్లిన పోలింగ్ సిబ్బందికి అన్ని సౌకర్యాలు కల్పించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల సంఘం నియమాలను అనుసరించి పత్రాలను నింపాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ నగేష్, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి,ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

# డాక్టర్ నర్ల సురేష్ ఉత్తమ మానవతావాది పురస్కారం అందించిన లయన్స్ క్లబ్



వస్తవ తెలంగాణా డైలీ న్యూస్ /. హైదరాబాద్ చెర్లపల్లి లోని సిఐఏ హాల్ లో లయన్స్ ఇంటర్నేషనల్, టీ చంద్రమోహన్ ఆధ్వర్యంలో చంద్ర మీట్ రీగాన్ ఘనంగా నిర్వహించారు అందులో భాగంగా సమాజ హితం కోరే మచ్చ బొల్లారం కు చెందిన సమాజ సేవకుడు డాక్టర్ నరుల సురేష్ కు లయన్స్ క్లబ్ వారు ఉత్తమ మానవతావాది పురస్కారాన్ని అందజేశారు సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ గ్రహీత సురేష్ సేవా సమితి వ్యవస్థాపకులు డాక్టర్ నర్ల సురేష్ మాట్లాడుతూ ఈ పురస్కారం ఎంతో ఆనందాన్నిస్తూ బాధ్యతను మరింత పెంచిందని మునుముందు పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు చేస్తూ పేదలకు అండగా ఉంటానని తెలిపారు ఈ కార్యక్రమంలో టి ఉమా హరినాథ్ రావు రమణారెడ్డి శ్రీనివాస్ అధిక సంఖ్యలో లయన్స్ క్లబ్ మెంబర్స్ పాల్గొన్నారు

# ప్రజలే నా బలం, వారి నమ్మకమే నా ప్రేరణ, ప్రజలతో పాటు నడుస్తూ సేవ చేయడమే నా ధ్యేయం - బి.ఆర్.ఎస్.ఎల్. పి. విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద.







కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు..
ప్రజల సమస్యలే తన రాజకీయ దిశగా భావించే ఎమ్మెల్యే శ్రీ కె.పి. వివేకానంద్ పేటబషీరాబాద్‌లోని తన క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన రోజువారీ ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొని ప్రజల మనసులు గెలుచుకున్నారు.ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, వినతులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి అంశాన్ని ఓపికగా విని, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని వేగంగా పరిష్కరించేలా చర్యలు చేపడతామని ఆయన భరోసా ఇచ్చారు.అదేవిధంగా, సామాజిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలకు సంబంధించిన ఆహ్వానాలను కూడా ప్రజల నుంచి స్వీకరించి, ప్రతి కార్యక్రమంలో పాల్గొని ప్రజలతో మరింత దగ్గరగా ఉండాలన్న తన సంకల్పాన్ని వెల్లడించారు."ప్రజలే నా బలం... వారి నమ్మకమే నా ప్రేరణ" అని పేర్కొన్న ఎమ్మెల్యే , నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజలతో పాటు నడుస్తూ సేవ చేయడమే తన ధ్యేయమని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సంక్షేమ సంఘాల నాయకులు, సభ్యులు, వివిధ కాలనీ వాసులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

# సదాశివపేట పట్టణంలోని ఎనిమిదో వార్డులో జయ రెడ్డి ప్రచారం





సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా సదాశిపేట పట్టణం జగ్గారెడ్డి కూతురు క్యా రెడ్డి ఎన్నికల ప్రచారం చేశారు 8వ వాడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సిహెచ్ రేణుక శ్రీనివాస్ గౌడ్ తరపున ప్రచారం చేశారు 8వ వార్డు అభివృద్ధి సంపూర్ణంగా కృషి చేస్తానని అన్నారు కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరేరని కోరారు ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ రాములు గౌడ్ సత్యనారాయణ గౌడ్ శ్ వార్డ్ ఇంచార్జ్ కందుకూరి కృష్ణ కోల్కొండ వెంకట్ రెడ్డి చింటూ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# మైక్రోబయాలజీ గోల్డ్ మెడలిస్ట్‌కు బి.ఆర్.ఎస్.ఎల్. పి. విప్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద సహకారం







కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...
మైక్రోబయాలజీ డిగ్రీలో గోల్డ్ మెడల్ సాధించిన పేద విద్యార్థి శ్రీపతి ఉదయ్ కుమార్‌కు ఆస్ట్రేలియాలోని =వీ×ు యూనివర్సిటీలో మైక్రోబయాలజీ విభాగంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదువుకునే అవకాశం లభించింది. అయితే ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఉన్నత విద్యకు ఆటంకం ఏర్పడడంతో స్థానిక శాసనసభ్యులు, బి.ఆర్.ఎస్.ఎల్. పి. విప్ కె.పి. వివేకానంద ని ఆర్థిక సహాయం కోసం ఆశ్రయించారు.విద్యార్థి అభ్యర్థనకు వెంటనే స్పందించిన ఎమ్మెల్యే , లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ సభ్యులకు విషయం తెలియజేశారు. ఎమ్మెల్యే సిఫారసు కి స్పందించిన లయన్స్ క్లబ్ సభ్యులు సోమవారం ఉదయం రూ.1,30,000 ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా విద్యార్థికి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తాను సిఫారసు చేసిన మూడు రోజులలోనే విద్యార్థికి అండగా నిలిచేందుకు ముందుకు రావడం ఎంతో సంతోషదాయకమని, అభినందనీయమని తెలిపారు. భవిష్యత్తులోనూ ఇలాగే పేద విద్యార్థులకు సహకారం అందించాలని లయన్స్ క్లబ్ సభ్యులను కోరారు. నియోజకవర్గంలో పేద విద్యార్థులు వైద్య, ఇంజనీరింగ్ వంటి ఉన్నత విద్యను పూర్తి చేసుకునేందుకు తన వంతుగా ఎల్లప్పుడూ ఆర్థిక సహాయం అందిస్తున్నామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ అధ్యక్షులు ఆంజనేయులు, డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్ విజయ్ కుమార్ శెట్టి, సీనియర్ సభ్యులు చల్లా శ్రీనివాస రెడ్డి, రామేశ్వర్ రెడ్డి, కోలా వెంకటేష్, ముదిరాజ్ శ్రీనివాస్ రెడ్డి, నరసింహులు గౌడ్, బాలరాజు, ప్రవీణ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల మున్సిపాలిటీ గడ్డపై ఎగిరేది కాంగ్రెస్ జెండానే అని తెలిపిన నర్సారెడ్డి భూపతి రెడ్డి .



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు..** సోమవారం చేవెళ్ల మున్సిపాలిటీ చివరి రోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా 9వ వార్డు అభ్యర్థి నరసింహులు, 10వ



వార్డు అభ్యర్థి శంకర్ నందిమొల్ల, 13 వ వార్డు అభ్యర్థి కాసుల రాము గౌడ్, 17వ వార్డు అభ్యర్థి కృష్ణా నాయక్, 18వ వార్డు అభ్యర్థి మంగలి కళ్యాణి యాదగిరి లకు మద్దతుగా ఇంటింటి ప్రచారంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య , మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి తో కలిసి పాల్గొన్న మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి ఈ సందర్భంగా భూపతి రెడ్డి మాట్లాడుతూ చేవెళ్ల మున్సిపాలిటీ గడ్డమీద ఎగిరేది కాంగ్రెస్ జెండానేనని ప్రజలు



కూడా 13వ తారీకు కాంగ్రెస్ విజయోత్సవాలలో పాల్గొనడానికి సన్నద్ధం అవుతున్నారని, చేవెళ్ల మున్సిపాలిటీ ప్రజలు అభివృద్ధిని గర్వంగా చెప్పుకునే రోజులు మున్ముందు రాబోతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థి సమత వెంకటరెడ్డి, చేవెళ్ల వ్యవసాయ మార్కెటింగ్ చైర్మన్ పెంటయ్య, వైస్ చైర్మన్ రాములు, సీనియర్ నాయకులు బండారి శైలజ అగిరెడ్డి, బ్లాక్ అధ్యక్షుడు ప్రభాకర్, ప్రవీణ్ గౌడ్ కుత్బుల్లాపూర్ నాయకులు జలీల్ ఖాన్, రాధాకృష్ణ పాల్గొన్నారు.

## జాతీయ సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలీ

**-బిఆర్ టీయు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి**




**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...**
మేడ్చల్ ఫిబ్రవరి 12 నిర్వహించనున్న జాతీయ సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని బి ఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి ఆధ్వర్యంలో ఆదివారం ఆయన కార్యాలయంలో సిపిఐ నాయకులు, కార్మికులు, గోడపత్రికను ఆవిష్కరించారు.. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.. కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై సమ్మెకు సంఘీభావం ప్రకటించారు.. ఈ సందర్భంగా బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి మాట్లాడుతూ.. కార్మికుల హక్కుల సాధనకు జరుగుతున్న జాతీయ సమ్మెలో ప్రతీ కార్మికుడు బాధ్యతగా పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ సమ్మె కీలకమని తెలిపారు.. కార్మికవర్గం ఐక్యంగా ముందుకు సాగితేనే హక్కులు సాధ్యమవుతాయని తెలిపారు..

## స్వచ్ఛమైన పరిపాలన బీజేపీ తోనే సాధ్యం.

**- మెదక్ ఎంపీరఘునందన్ రావు.**





**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** కారు గుర్తు పరిపాలన మంచిగా లేదని చేయి గుర్తుకు వేస్తే చెయ్ గుర్తు పాలనలో నిండా మోసం చేసిందని బిజెపి అభ్యర్థులను గెలిపించాలని అభివృద్ధి చేసి చూపిస్తామని మెదక్ ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తూప్రాన్ లో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద జరిగిన సభలో మాట్లాడారు. స్వచ్ఛమైన పరిపాలన బిజెపి మాత్రమే అందిస్తుందని బిజెపి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బిజెపికి ఒకసారి అవకాశం ఇవ్వాలని కోరారు. డబుల్ బెడ్ రూమ్ సమస్యలు పరిష్కరించాలంటే బిజెపి అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. ఒకటో వార్డు ధనలక్ష్మి బద్రి తో నుండి 16 వార్డు నవ్య శ్రీ వేణుగోపాల్ వరకు 16 వార్డుల బిజెపి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్, నత్తి మల్లేష్, పట్టణ బిజెపి అధ్యక్షులు జానకిరామ్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు పిట్ల పోచయ్య, నాయకులు సాయిబాబా గౌడ్, వేణుగోపాల్, మధు, మహేష్ కౌన్సిలర్ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు



**చౌటకు//వాస్తవ తెలంగాణ న్యూస్ ఫిబ్రవరి 09 కృష్ణ కాంత్ ప్రతినిధి**
మండల కేంద్రమైన చౌటకూర్లో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని ఆర్డబ్ల్యుఎస్ ఏఈ నాగసాయి తెలిపారు. సర్పంచ్ పార్కల రాంరెడ్డితో కలిసి సోమవారం గ్రామంలో పర్యటించారు. తాగునీటి ఎద్దడి ఉన్న వీధులను గుర్తించి, అందుకనుగుణంగా చర్యలు చేపడుతామన్నారు. పైపులైన్లు లేని ప్రాంతాలకు కొత్తగా లైన్లు ఏర్పాటు చేసి తాగునీటిని సరఫరా



చేయడం జరుగుతుందన్నారు. సింగూరు ప్రాజెక్టుకు మరమతు పనులు చేపడుతున్న దృష్ట్యా మంజీర నీటి సరఫరా నిలిచిపోనున్నదన్నారు. ముం దస్తు జాగ్రత్తగా వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని సర్వే చేపడుతున్నామన్నారు. గ్రామంలో కొనసాగుతున్న సింగిల్ ఫేజ్ బోరుమోటార్లు సక్రమంగా



పనిచేస్తున్నాయా అంటూ గ్రామ పంచాయ తీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. తాగునీటి ఎద్దడి నివారణకు ఏం చర్యలు తీసుకోవాలో నిర్ణయించి అందుకనుగుణంగా ముందుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దమ్మి నాగరాణికృష్ణ, మాజీ ఉప సర్పంచ్ కలాలి రామాగౌడ్, వార్డు సభ్యులు చక్రపాణి, మంగలి బాలరాజ్, కృష్ణ, గోరేమియా, లక్ష్మయ్య, పంచాయతీ కార్యదర్శి సందీప్ గౌడ్ పాల్గొన్నారు.

# సదాశివపేట పట్టణంలో బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాజీ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పటేల్ మరొకసారి గెలిపిస్తే 26 వార్డును భారీ ర్యాలీ



**సదాశివపేట వాస్తవ తెలంగాణన్యూస్** సదాశివపేట పట్టణంలోని 26వ వార్డు భారీ ర్యాలీతోప్రజలకు మరొసారి ఆశీర్వదించి గెలిపిస్తే 26వ వార్డు సుందరంగా అభివృద్ధి చేస్తానని కారు గుర్తుకు ఓటు వేసి మాజీ చైర్పర్సన్ అపర్ణ శివరాజ్ పటేల్



తెలిపారు ఇంటింటి ప్రచారంలో పాల్గొని మాట్లాడారు ఈ ప్రచారంలో ఎమ్మెల్యే సతీమణి అరుణ ఎడ్ల బజార్ వీరశైవ



లింగం కుల బంధువులు మహిళలు పార్టీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ మాటలు గారడని నమ్మి మోసపోవద్దని ఆమె ప్రజలను కోరారు ఎమ్మెల్యే చింతల ప్రభాకర్ సహకారంతో వార్డు అభివృద్ధి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో కార్యకర్తలు నాయకులు పట్టణ ప్రజలు వాడు ప్రజలు పాల్గొన్నారు

## గ్రామ అభివృద్ధి నా లక్ష్యం

**- సర్పంచ్ సంధ్యారాణి మల్లికార్జున్ గౌడ్**



**చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి ఫిబ్రవరి 9**
సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండలం శివంపేట్ గ్రామ పంచాయతీ ఆవరణలో సోమవారం గ్రామ సర్పంచ్ సంధ్యారాణి మల్లికార్జున్ గౌడ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు సర్పంచ్ మాట్లాడుతూ రాబోయే వేసవిలో నీళ్ల ఎద్దడి లేకుండా గ్రామ అభివృద్ధి లక్ష్యంగా అభివృద్ధి చేస్తానని అన్నారు గ్రామ సభలో పలు పనులకు తీర్మానించుకున్నారు అనంతరం సర్పంచ్ ఎలక్షన్లో ఇచ్చిన హామీలను గ్రామంలో అత్యవసర పలు సమస్యలు ను పరిష్కరించాలని సర్పంచ్ ఉప సర్పంచ్ కు వినతిపత్రం అందజేసిన గోపాల్ అలీమ్ రాజేందర్ రాజు రామ్ చందర్ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నత్తి దశరథ్ వార్డ్ మెంబర్స్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# 12 వ వార్డులో చివరి రోజున తన ప్రచారాన్ని జోరుగా నిర్వహించిన పులిమామిడి మమత



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్.**
సంగారెడ్డి జిల్లాసదాశివపేట పట్టణంలోని సాధారణ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పులిమామిడి మమత రాజు దంపతులు తన ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు. గత ఐదు సంవత్సరాల కాలంలో తాము చేసిన అభివృద్ధి పనుల గురించిన కార్యక్రమాలను ప్రతి ఓటరు మహాషయులకు వివరిస్తూ తాము తాము చేసిన అభివృద్ధి 12 వ వార్డు ప్రజలకు కళ్ళ ముందు కనిపిస్తుందని, ఓటరు మహాషయులందరు గమనించి ఐదు సంవత్సరాలు మీకు అందుబాటులో ఉండి మీ సమస్యలు మా సమస్యలుగా భావించి మన వార్డును మరింత భివృద్ధి చేస్తానని పులి మామిడి మమత హామీ ఇచ్చారు. 11వ తారీఖున జరిగేటటు వంటి మున్సిపల్ ఎన్నికలలో 12 వ వార్డు ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించ వలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఇట్టి కార్యక్రమంలో 12వ వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# టీటీడీ లడ్డూ వ్యవహారం హిందూ ధార్మిక సంఘాల నిరసన



**తిరుపతి, ఫిబ్రవరి 9, :** అలిపిరి గరుడ సర్కిల్ వద్ద హిందూ ధార్మిక సంఘాలు సోమవారం నిరసనకు దిగాయి. వైసీపీ హయాంలో తిరుమలలో చేసిన పాపాలు ఒప్పుకోవాలంటూ నినాదాలు చేశాయి. టెంకాయలు కొట్టి క్షమించు దేవుడా అంటూ వేడుకున్నాయి. శ్రీవారి ప్రసాదాన్ని కల్తీ చేసిన హిందూ ద్రోహులను క్షమించకూడదని హెచ్చరించాయి. ఏడుకొండల స్వామి లడ్డూ ప్రసాదాన్ని కల్తీ చేసిన వైసీపీని ప్రజలు స్వచ్ఛందంగా బహిష్కరించాలని పిలుపునిచ్చాయి.స్వామివారి లడ్డూ ప్రసాదం కల్తీ పాపం కాదని.. మహా పాపమని హిందూ ధార్మిక సంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ప్రసాదం కల్తీ చేయడమంటే భక్తుల విశ్వాసంపై దాడి చేసినట్లేనని చెప్పుకొచ్చాయి. కుట్రపూరితంగా కల్తీ చేసిన గత వైసీపీ ప్రభుత్వానికి హిందువులే బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చాయి. తిరుమల క్షేత్రంపై జరిగిన కుట్రలపై విచారణ జరపాలని డిమాండ్ చేశాయి. తిరుమలపై దాడి జరిగితే హిందువులంతా గొంతెత్తాలని, వైసీపీ నేతలు వేంకటేశ్వరస్వామికి, శ్రీవారి భక్తులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశాయి. కల్తీ నెయ్యి వ్యవహారంపై త్వరలోనే రాష్ట్రపతిని కలుస్తామని హిందూ ధార్మిక సంఘాలు స్పష్టం చేశాయి.

# ఏపీ లిక్కర్ స్కాం కేసులో కసిరెడ్డికి రెగ్యులర్ బెయిల్ తిరస్కరణ



**ఢిల్లీ, ఫిబ్రవరి 9, :** సుప్రీం కోర్టులో కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డికి ఊరట దక్కలేదు. ఏపీ లిక్కర్ కుంభకోణం కేసులో కసిరెడ్డికి రెగ్యులర్ బెయిల్ ఇవ్వడానికి సుప్రీం ధర్మసనం నిరాకరించింది. ఈ కుంభకోణంలో కసిరెడ్డి ఎన్ని కోట్లు అక్రమంగా ఆర్జించారని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ సూటిగా ప్రశ్నించారు. సుమారు రూ.750 కోట్ల కుంభకోణంలో 9 నెలలుగా జైల్లో ఉండటం పెద్ద సమయమేమీ కాదని అన్నారు. ఈ కేసులో ప్రధాన కుట్రదారు కసిరెడ్డి అని తెలుస్తోందని తెలిపారు.రూ.750 కోట్లు డిపాజిట్ చేసిన షెల్ కంపెనీతో కసిరెడ్డి నేరుగా సంబంధాలున్నట్లు సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ అభిప్రాయపడ్డారు. ప్రస్తుతానికి కసిరెడ్డికి రెగ్యులర్ బెయిల్ ఇవ్వలేమని స్పష్టం చేశారు. అయితే తమ వాదనలు వినిపించడానికి కొంత సమయం కావాలని ధర్మాసనాన్ని కసిరెడ్డి తరపు న్యాయవాది కోరారు. తదుపరి విచారణను వచ్చే గురువారానికి ధర్మాసనం వాయిదా వేసింది. ఏపీ లిక్కర్ కుంభకోణం కేసులో బెయిల్ కోసం సుప్రీంకోర్టుని కసిరెడ్డి ఆశ్రయించిన విషయం తెలిసిందే. అయితే, కసిరెడ్డికి గతంలో రెగ్యులర్ బెయిల్‌ని ఏపీ హైకోర్టు నిరాకరించింది. ఈ క్రమంలోనే హైకోర్టు తీర్పును సుప్రీంలో కసిరెడ్డి సవాలు చేశాడు. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. కసిరెడ్డి బెయిల్‌ను వ్యతిరేకిస్తూ ఏపీ ప్రభుత్వం తరపున సిద్ధార్థలూథ్రా వాదించారు.

# శ్రీకాళహస్తిలో ఫేక్ పూజల ప్రచారం ఆలయ అధికారుల అలర్ట్



**తిరుపతి, ఫిబ్రవరి 9:** శ్రీకాళహస్తి ఆలయంలో మహాశివరాత్రి రోజున రాహు కేతు పూజలు నిర్వహిస్తామంటూ ప్రచారం చేసిన దేవధాం యాప్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ విషయాన్ని ఆలయ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో ఈ మేరకు చర్యలు తీసుకున్నారు. శ్రీకాళహస్తి ఆలయంలో మహాశివరాత్రి రోజు రాహు కేతు పూజలు నిర్వహిస్తామని ఇన్‌స్టాగ్రామ్‌లో దేవధాం యాప్ పేరుతో కొందరు ప్రచారం నిర్వహించారు. యాప్ ద్వారా బుక్ చేసుకుంటే ఆలయం ముందు నుంచి వీడియో చిత్రీకరణ చేయిస్తామని చెప్పారు. అయితే, శ్రీకాళహస్తి దేవస్థానం మహాశివరత్రి రోజు రాహు కేతు పూజల్ని రద్దు చేసిన విషయం తెలిసిందే.శ్రీకాళహస్తి ఆలయంలో రాహు కేతు పూజలు నిర్వహించే పద్ధతికి భిన్నంగా దేవధాం యాప్ చార్జీలు ప్రకటించింది. ఆలయంలో పూజలో పాల్గొనే వారికి ఎక్కడ పూజ చేసుకుంటారో అనేదాన్ని బట్టి చార్జీలు నిర్ణయిస్తారు. కానీ, ఈ యాప్‌లో మాత్రం ఎంత మంది పాల్గొంటే అంత ఎక్కువ అమౌంట్ వసూలు చేస్తామని ప్రకటించారు. అంతేకాకుండా, పూజ తర్వాత ప్రసాదాలు ఇచ్చే సంప్రదాయం ఆలయంలో లేకపోయినా.. దేవధాం యాప్.. ప్రసాదాన్ని కొరియర్ చేస్తామని ప్రకటించింది. ఈ ప్రచారాన్ని గుర్తించిన ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ప్రతినిధులు.. వీడియోలు, యాప్‌లోని వివరాలను సేకరించి.. శ్రీకాళహస్తి ఆలయ అధికారుల దృష్టికి తీసుకెళ్లి వివరణ కోరారు.వివరాలు తీసుకున్న ఆలయ అధికారులు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో దేవధాం యాప్‌పై శ్రీకాళహస్తి పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. భక్తులు ఇలాంటి యాప్‌లకు దూరంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# ఏపీఎస్ ఆర్టీసీ పనితీరుపై సీఎం చంద్రబాబు ప్రత్యేక ప్రశంసలు.



**అమరావతి, ఫిబ్రవరి 9:** సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన మంత్రులు, కార్యదర్శుల సమీక్షా సమావేశంలో స్త్రీ శక్తి పథకం విజయవంతమైన అమలుపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను సీఎం ప్రత్యేకంగా అభినందించారు. సమావేశంలో ఏపీఎస్ ఆర్టీసీ పనితీరుపై రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమక్షంలో ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రశంసలు కురిపించారు. ఈ ప్రశంసలపై సంతోషం వ్యక్తం చేసిన మంత్రి మండిపల్లి.. తమకు బాధ్యత మరింత పెరిగిందన్నారు.స్త్రీ శక్తి పథకం ద్వారా ఇప్పటివరకు 4 కోట్ల మంది మహిళా ప్రయాణికులకు ఉచిత బస్సు ప్రయాణ సేవలను ఏపీఎస్ ఆర్టీసీ విజయవంతంగా అందించిందని తెలిపారు. మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. స్త్రీ శక్తి పథకాన్ని కేవలం బరువుగా కాకుండా బాధ్యతగా స్వీకరించి సేవలు అందిస్తామని తెలిపారు. భవిష్యత్తులో మెరుగైన సేవలను మహిళలకు అందిస్తామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు.

# ఎల్లంపేట్ మున్సిపాలిటీలోని నూతనకల్ లో ప్రచారం చేసిన మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి















**మేడ్చల్ వాస్తవ తెలంగాణ న్యూస్,** ఎల్లంపేట్ మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారాలు జోరుగా అందుకున్నాయి. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అధికార కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సైతం, నూతనకల్ లో విస్తృతంగా క్షేత్రస్థాయిలో ప్రచారం చేశారు. ఆదివారం మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి,15వ వార్డు అభ్యర్థి నాతి వేణుగోపాల్ గౌడ్,16వ వార్డు అభ్యర్థి సద్ది సుదర్శన్ రెడ్డి, 21వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చిన్నోళ్ల ప్రేమ్ సాగర్, 22 వార్డు అంకుల వరలక్ష్మి అశోక్ గౌడ్ ఆయా వార్డుల ఓటర్లు అత్యధిక మెజారిటీతో ఓట్లేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో క్షేత్రస్థాయిలో అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పం కట్టుకున్నారని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో పేదలకు కొత్త రేషన్ కార్డులను ఇవ్వడంలో విఫలమైందని, కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అధికారంలోకి వచ్చాక కొత్త రేషన్ కార్డులను అందజేసిందని చెప్పారు. మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగిరి క్షేత్రస్థాయిలో ఉన్నటువంటి చిన్నపాటి సమస్యలతో పాటు, దీర్ఘకాలికంగా ఉన్నటువంటి ప్రధాన సమస్యలను సైతం ఎన్నుకోబడిన వ్యక్తులు ప్రభుత్వ సహకారంతో పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వంట గ్యాస్ సబ్సిడీ, రైతుబంధు, రుణమాఫీ చేపట్టిందని హర్షం వ్యక్తం చేశారు. కావున స్థానిక సంస్థల ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి ఓటర్లు అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాజీ మంత్రి అంబటికి మరో షాక్ ఒక దాని వెంట మరొకటి



**అమరావతి, ఫిబ్రవరి 9:**మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత అంబటి రాంబా బుకు మరో షాక్ తగిలింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై అనుచిత వ్యాఖ్యల కేసులో అంబటి రాంబాబు ను పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. కోర్టు ఎదుట హాజరుపర్చగా.. కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో అంబటి రాంబాబును రాజమహేంద్రవరం జైలుకు తరలించారు. అంబటి రాంబాబు ప్రస్తుతం రాజమండ్రి జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. అయితే తాజాగా మరో కేసులో అంబటి రాంబాబుకు కోర్టు రిమాండ్ విధించింది. మెడికల్ కాలేజీలను పీపీపీ పద్ధతిలో అభివృద్ధి చేయాలన్న ప్రభుత్వ నిర్ణయంపై వైసీపీ విమర్శలు గుప్పిస్తున్న సంగతి తెలిసిందే. పీపీపీ విధానాన్ని వ్యతిరేకిస్తూ గతంలో ఆ పార్టీ పలు నిరసనలు కూడా చేసింది.ఈ క్రమంలోనే మాజీ మంత్రి అంబటి రాంబాబు నేతృత్వంలోనూ నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. 2025 నవంబర్ 12వ తేదీ అంబటి రాంబాబు నేతృత్వంలో ఆందోళన నిర్వహించారు. అయితే ఆందోళన సందర్భంగా అంబటి రాంబాబు పోలీసులతో దురుసుగా ప్రవర్తించారనే ఆరోపణలు వచ్చాయి. ఈ ఆరోప ణలపై గుంటూరులోని పట్టాభిపురం పోలీసులు అంబటి రాంబా బు మీద కేసు నమోదు చేశారు. ఈ కేసు విచారణ కోసం అంబ టి రాంబాబును రాజమహేంద్రవరం నుంచి పీటీ వారెంట్‌పై గుం టూరు కోర్టుకు తరలించారు. గుంటూరులోని స్పెషల్ జ్యుడీషి యల్ కోర్టులో హాజరుపరిచారు. కేసు విచారించిన న్యాయమూర్తి అంబటి రాంబాబుకు 14 రోజుల రిమాండ్ విధించారు. మరోవైపు అంబటి రాంబాబు కస్టడీ పిటిషన్ మీద న్యాయస్థానంలో విచారణ జరగనుంది. అనంతరం రాజమండ్రి జైలుకు అంబటి రాంబాబును తరలించే అవకాశాలు ఉన్నాయి. చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ అంబటి రాంబాబుపై ఇటీవల తెలుగు దేశం శ్రేణులు భగ్గుమన్నాయి. గుంటూరులోని ఆయన నివాసం వద్ద ఆందోళన నిర్వహించాయి. ఈ క్రమంలోనే గుంటూరులోని అంబటి రాంబాబు ఇంటిపైనా, ఆయన వాహనాలపైనా దాడి జరిగింది. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపింది. ఈ ఘటనపైనా గుంటూరు పోలీసులు కేసు నమోదు చేశారు.

# వివాహితపై అత్యాచార యత్నం బయటకుచెబితే చంపుతానంటూ బెదిరింపులు



**ఎన్టీఆర్ జిల్లా, ఫిబ్రవరి 9:** ఎన్టీఆర్ జిల్లాలో దారుణ ఘటన చోటు చేసుకుంది. తిరువూరు రూరల్ మండలంలోని ఎరుకోపాడు గ్రామంలో ఓ వివాహితపై అదే గ్రామానికి చెందిన సురగం శ్రీనివాసరావు అనే వ్యక్తి అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. ఈ విషయం బయటకు చెబితే.. తనతో సహా భర్త, పిల్లలను చంపేస్తానని నిందితుడు బెదిరించాడని బాధితురాలు వాపోయారు. ఈ ఘటనపై.. భర్త ఎరువ బ్రహ్మం, గ్రామపెద్దల సహకారంతో గత బుధవారం తిరువూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారామె.అయితే.. ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు తమకు సరైన న్యాయం జరగలేదని బాధితురాలు ఆవేదన చెందారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని, తమకు తగిన న్యాయం చేయాలని భర్త డిమాండ్ చేశారు. తిరువూరు పోలీసులు చిన్నపాటి సెక్షన్లు మాత్రమే పెట్టి.. కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని బాధిత కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై త్వరితగతిన దర్యాప్తు జరిపి, నిందితుడిని అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు, బాధితులు డిమాండ్ చేశారు.

# బడ్జెట్ భారత్ కోసమా అమెరికా కోసమా : అఖిలేశ్ యాదవ్ విమర్శలు



**న్యూఢిల్లీ:**భారత్– అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందం విషయంలో కేంద్రంపై సమాజ్?వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ తీవ్ర విమర్శలు చేశారు. ప్రభుత్వం భారత్ మార్కెట్‌ను కేంద్రం అమెరికాకు అప్పగించిందని, అలాగే 'మేక్ ఇన్ ఇండి యా' స్ఫూర్తిని వదిలేసిందని ఆరోపించారు. ఓ వార్త సంస్థతో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు'బీజేపీ ప్రాథమిక ఆర్థిక అంశాలపై చర్చించాలనుకోవడం లేదు. మీరు(బీజేపీ) అమెరికాకు 500 బిలియన్ల డాలర్ల విలువైన భారత్? మార్కెట్?ను అప్పగించారు. మీ 'మేక్ ఇన్ ఇండియా' సింహం తుప్పు పట్టిపోయింది. ఇది వీర్ సావర్కర్‌పై చర్చించే సమయం కాదు. అలా చేస్తే చరిత్రలోని అనేక పేజీలు తిరగేయాలి. ఇక ఈ బడ్జెట్ అమెరికా కోసం చేసారా? లేదా భారత్? కోసం రూపొం దించారా? ప్రతి విమానాశ్రయంలో మీరు చిరుధాన్యాల ప్రకట నలు పెడుతున్నారు. కానీ అదే సమయంలో వాటిని విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. మనం మన జంతువులకు కూడా తిండి పెట్టలేమా?' అని అఖిలేశ్ యాదవ్ ప్రశ్నిం చారు.పశుగ్రాసం దిగుమతులపై ఆందోళనపశుగ్రాసం దిగుమ తుల వల్ల స్థానిక పరిశోధనా సంస్థలు, గ్రామీణ జీవనోపాధి దెబ్బతింటోందని అఖిలేశ్ విమర్శించారు. 'ఝాన్సీలో గ్రాస్‌ల్యాం డ్ అండ్ ఫోడర్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఉంది. పశువుల పాల ఉత్పత్తి పెరగడానికి, నాణ్యత మెరుగుపడటానికి, కొవ్వు శాతాన్ని పెంచడానికి ఏ మేత మంచిదో పరిశోధన చేయడం వారి పని. కానీ మీరు పశు గ్రాసాన్ని విదేశాల నుంచి దిగుమతి చేసుకుని ఆ ప్రయత్నాన్ని నాశనం చేస్తున్నారు. దీని వల్ల పాడి పరిశ్రమలో ఉన్న వెనుకబడిన వర్గాలు, దళితులపై ప్రభావం పడుతుంది. బీజేపీ నాయకుల్లో ఎవరూ పాలు ఉత్పత్తి చేయరు. అంతా వెనుకబడిన వర్గాలు, దళితులే చేస్తారు. బీజేపీ నేతలు పెద్ద భూస్వాములు. అందుకే ముందు మార్కెట్‌ను చైనాకు ఇచ్చారు, ఇప్పుడు అమెరికాకు ఇచ్చారు' అని అఖిలేశ్ యాదవ్ అన్నారు.

# జిల్లా పరిషత్ ఎన్నికల తర్వాత హోటల్ వద్ద కారులో రెండు ఈవీఎంలు



**ముంబై:** జిల్లా పరిషత్ ఎన్నికల తర్వాత అర్ధరాత్రి వేళ ఒక హోటల్ వద్ద ఉన్న కారులో రెండు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈవీఎంలు) కనిపించాయి. దీంతో ఈవీఎంల ట్యాంపరింగ్ జరిగినట్లు ఆరోపణలు వచ్చాయి. అయితే ఓటింగ్‌కు వినియోగించని 'రిజర్వ్' ఈవీఎంలని ఎన్నికల సంఘం (ఈసీ) తెలిపింది. వీటిని సకాలంలో స్ట్రాంగ్ రూమ్‌కు తరలించకపోవడంపై చర్యలు చేపట్టినట్లు పేర్కొంది. మహారాష్ట్రలోని సోలాపూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. సోలాపూర్‌తో సహా 12 జిల్లా పరిషత్, 125 పంచాయతీలకు ఫిబ్రవరి 7న ఎన్నికలు జరిగాయి.కాగా, పోలింగ్ ముగిసిన తర్వాత శనివారం అర్ధరాత్రి వేళ మోహోల్‌లోని ఒక హోటల్ సమీపంలో ఎన్నికల విధుల్లో ఉన్న అధికారి కోసం అద్దెకు తీసుకున్న కారులో రెండు ఈవీఎంలు కనిపించాయి. దీంతో ఈవీఎంల ట్యాంపరింగ్ జరిగినట్లు ఎన్సీపీ అభ్యర్థి ఆరోపించారు. దీనిపై విచారణ జరుపాలని డిమాండ్ చేశారు.మరోవైపు ఈ సమాచారం తెలిసిన వెంటనే ఎన్నికల రిటరి ్నంగ్ అధికారి, తహసీల్దార్, పోలీస్ సిబ్బంది ఆ హోటల్ వద్దకు చేరుకున్నారు. అక్కడ ఉన్న కారు లోని ఈవీఎంలను తనిఖీ చేశారు. అవి 'రిజర్వ్' ఈవీఎంలు అని, ఓటింగ్ కోసం ఉపయో గించలేదని ఎన్నికల అధికారి తెలిపారు. ఆ రెండు ఈవీఎంలు సీలు వేసిన స్థితిలో ఉన్నా యని చెప్పారు.మహారాష్ట్ర ఎన్నికల సంఘం కూడా ఈ సంఘటనపై స్పందించింది. పోలింగ్ సమ యంలో ఎలాంటి అవకతవకలు లేదా అక్రమాలు జరుగలేదని స్పష్టం చేసింది. రిజర్వ్ ఓటింగ్ సకాలంలో జమ చేయడంలో విఫలమైన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొంది.

# వితంలో ఏదీ సులువుగా ఉండదు పరీక్షా పే చర్చలో విద్యార్థులతో మోదీ



**న్యూఢిల్లీ:** సాంకేతికత మనం పనిచేసే విధానాన్ని మారుస్తుందని, దాన్ని అర్థం చేసుకుని అవసరానికి తగినట్లుగా వినియోగించుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. అంతేగానీ సాంకేతికతే మిమ్మల్ని బానిసలుగా మార్చుకునే పరిస్థితికి వెళ్లొద్దని సూచించారు. 'పరీక్షా పే చర్చ రెండో ఎడిషన్‌లో భాగంగా పలువురు విద్యార్థులతో ప్రధాని మాట్లాడారు.ఈ సందర్భంగా కెరీర్ పురోగతికి సంబంధించి వారికి విలువైన సూచనలు చేశారు. విద్యార్థులు వెలిబుచ్చిన సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. క్రమశిక్షణ, ప్రేరణ ఈ రెండింటిలో ఏది ముఖ్యం..? అన్న ప్రశ్నకు.. ఆ రెండింటినీ పోల్చకూడదని అన్నారు. ఎంత స్ఫూర్తి పొందినా ఆచరణలో క్రమశిక్షణ లేకపోతే సత్ఫలితాలు పొందలేరని అన్నారు. సమయపాలన, స్థిరత్వం, స్వీయ క్రమశిక్షణే మన ప్రేరణను అర్థవంతమైన ఫలితాలుగా మారుస్తుందని చెప్పారు.ఏఐతో ఉద్యోగాలు పోతాయన్న భయాలు నిజమేనా..? అన్న ప్రశ్నకు సాంకేతికత మన పనితీరును మెరుగుపరుస్తుందని చెప్పారు. దాన్ని సరిగ్గా వినియోగించుకుంటే ఏఐకి విద్యార్థులు భయపడాల్సిన పనిలేదన్నారు. టెక్నాలజీతో ఎలా పనిచేయాలన్నది నేర్చుకోవడం చాలా ముఖ్యమని చెప్పారు. జీవితంలో ఏదీ సులువుగా ఉండదన్నారు.విద్యార్థులకు ఐదు ట్రావెల్ డెస్టినేషన్స్ చెప్పండి..? అని అడుగగా.. ముందు మన సొంత ప్రాంతాలపై దృష్టిపెట్టాలని చెప్పారు. మన జిల్లా, నగరం, రాష్ట్రంలో ఉన్న ముఖ్యమైన ప్రాంతాల జాబితాను రాసుకోవాలన్నారు. ఆ తర్వాత ఎక్కడికి వెళ్లాలో ఎంచుకోవాలని చెప్పారు. అనంతరం మన సమీపంలో ఉన్న ప్రాంతాల విశిష్టతను తెలుసుకుంటే, అది భవిష్యత్తులో ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు.మంచి నాయకుడిగా ఎలా మారాలి..? అన్న ప్రశ్నకు మన విధివిధానాలకు ఎన్నటికీ భయపడకూడదని చెప్పారు. విధేయత, నిబద్ధతతో పనిచేయాలన్నారు. నిలకడగా సరైన పని చేయడమే నిజమైన నాయకత్వమని చెప్పారు. లీడర్‌షిప్‌నకు ముఖ్యమైన లక్షణం మీ తెలియజేయగలడమని అన్నారు.మెదడు ఆరోగ్యంగా పనిచేయాలంటే కంటినిండా నిద్రపోవాలని ప్రధాని సూచించారు. విద్యార్థులు చదువుతో పాటు జీవితాన్ని కూడా ఆస్వాదించాలని పేర్కొన్నారు. ఆత్మవిశ్వాసంగా ఉండటం చాలా ముఖ్యమని, అప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధించగలమని ప్రధాని తెలిపారు.

# ఇస్లామాబాద్‌లో ఆత్మాహుతి దాడి భారత్ నిధులందిస్తోందంటూ పాక్ మంత్రి ఆరోపణలు.



**ఇస్లామాబాద్ :** ఇస్లామాబాద్‌లో ఆత్మాహుతి దాడి నెపాన్ని భారత్‌పై నెట్టేందుకు పాకిస్థాన్ ప్రయత్నిస్తూనే ఉంది. ఇస్లామాబాద్‌లోని షియా ముస్లింలకు చెందిన ఖదీజతుల్ కుబ్రా మసీదు, ఇమాంబర్గా (అషూర్‌ఖానా)లో గుర్తు తెలియని ఆత్మాహుతి బాంబర్ తనను తాను పేల్చేసుకోవటంతో 69 మంది మరణించారు. 169 మంది గాయపడ్డారు. ఈ దాడి వెనుక భారత్ హస్తం ఉందంటూ వచ్చిన వార్తలను కేంద్రం ఖండించింది. అయినప్పటికీ పాక్ నేతలు మాత్రం భారత్‌పై ఆరోపణలు చేస్తూనే ఉన్నారుతాజాగా పాక్ అంతర్గత వ్యవహారాల మంత్రి మొహసిన్ నఖ్వీ భారత్‌ను నిందిస్తూ ఆరోపణలు చేశారు. తమ దేశంలోని ఉగ్ర సంస్థలకు భారత్ నిధులందిస్తోందని అన్నారు. తాజా దాడిలో ఐసిస్, తాలిబన్ల పేర్లు బయటకు వచ్చాయని, వారికి భారత్ నుంచే నిధులు, లక్ష్యాలు వస్తున్నాయని ఆరోపించారు. మొదట్లో ఒక్కో ఉగ్రవాదికి 500 డాలర్లు వచ్చేవని, ప్రస్తుతం 1500 డాలర్లు అందుతున్నాయని అన్నారు. వారి బడ్జెట్‌ను ఎవరో పెంచుతున్నారని అన్నారు. తాజా దాడిలో అఫ్గాన్ పౌరుడే ప్రధాన సూత్రధారి అని, అతడిని అరెస్ట్ చేశామని నఖ్వీ తెలిపారు ఈ దాడికి బాధ్యత వహిస్తూ వెంటనే ఎవరూ ప్రకటన చేయలేదు అయితే, ఇది తెహ్రీక్ ఏ తాలిబాన్ పాకిస్థాన్ (టీటీపీ) పని అయి ఉండొచ్చని పోలీస్ వర్గాలు తెలిపాయి. దాడికి పాల్పడిన వ్యక్తి పాకిస్థాన్ పౌరుడు కాదని పేర్కొన్నాయి. రెండు రోజుల పర్యటన కోసం పాకిస్థాన్‌కు వచ్చిన ఉజ్బెకిస్థాన్ అధ్యక్షుడు షౌకత్ మిర్జియోయెవ్ ఇస్లామాబాద్‌లో ఉండగానే ఈ దాడి జరగటం సంచలనం సృష్టించింది. ఈ దాడిని భారత్ ఖండించింది.

# వాణిజ్యం ఒప్పందం కాదు- కొనుగోలుదారులు నిర్ణయిస్తారు' – రష్యా చమురు దిగుమతులపై పీయూశ్ గోయల్



**న్యూఢిల్లీ:**భారత్–అమెరికా మధ్య మధ్యంతర ఒప్పందం కుదిరిన తర్వాత రష్యా చమురు దిగుమతులపై తలెత్తిన సందేహాలకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూశ్ గోయల్ స్పష్టత ఇచ్చారు. రష్యా చమురు కొనుగోలుపై నిర్ణయాలు పూర్తిగా దేశీయ కొనుగోలుదారులవేనని అన్నారు. భారత్–అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందం వల్ల నిర్ణయించవని ఆయన అన్నారు. ఆదివారం ఓ వార్త సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.'అమెరికా నుంచి క్రూడ్ ఆయిల్, ఎల్‌ఎన్‌జీ లేదా ఎల్‌పీడీ కొనడం భారత్‌కు వ్యూహాత్మకంగా ప్రమోజనాల ఆధారంగా తీసుకుంటాం. ఎందుకంటే మేం ఇంధన వనరులను వైవిధ్యపరచాల్సిన అవసరం ఉంది. అయితే ఏది కొనాలి, ఎక్కడి నుంచి కొనాలి అనే నిర్ణయాలు పూర్తిగా కొనుగోలుదారులవే. వాణిజ్య ఒప్పందం ఎవరు ఏమి కొనాలి, ఎక్కడి నుంచి కొనాలి అని నిర్ణయించదు' అని పీయూశ్ గోయల్ వివరించారు.'ఆకర్షణీయంగా వాణిజ్య ఒప్పందం'ఇక వాణిజ్య ఒప్పందం వ్యాపార మార్గాన్ని సులభతరం చేస్తుందని పీయూశ్ గోయల్ తెలిపారు. పోటీ దేశాల కంటే ప్రాధాన్యతను కల్పిస్తుందని అన్నారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు అన్నీ పోటీలో ముందుండేందుకు ఇచ్చే ప్రాధాన్యత గురించే అని చెప్పారు. సాధారణంగా మనకు 18 శాతం పరస్పర సుంకం ఉన్నప్పటికీ, ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాల కంటే తమకు మెరుగైన ప్రాధాన్యం ఉందని అన్నారు. అందుకే ఈ వాణిజ్య ఒప్పందం చాలా ఆకర్షణీయంగా మారిందని గోయల్ చెప్పారు.ఈ ఒప్పందం భారత్ రష్యా చమురు విధానాన్ని ప్రభావితం చేస్తుందా అని ప్రశ్నించగా, దీనిపై విదేశాంగ మంత్రిత్వ శాఖ వ్యాఖ్యానించడం సముచితమని పీయూశ్ గోయల్ అన్నారు. 'వివిధ మంత్రిత్వ శాఖలు విస్తృత అంశాలపై మేమంతా కలిసి పనిచేస్తాం. కానీ వాణిజ్య ఒప్పందంలోని సూక్ష్మాంశాలు, వివరాలు కావాలంటే వ్యవసాయ మంత్రి, గ్రామీణాభివృద్ధి మంత్రి, టెలికాం మంత్రి లేదా విదేశాంగ మంత్రిని అడిగితే వారికి అవి తెలియకపోవచ్చు. వారు నన్ను సూచిస్తారు. అలాగే భౌగోళిక--రాజకీయ అంశాలైతే నేను విదేశాంగ మంత్రికి పంపిస్తా' అని ఆయన తెలిపారు.'అతి పెద్ద సమస్యే కాదు'అంతకుముందు మరో వార్త సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో రానున్న ఐదేళ్లలో అమెరికా నుంచి 500 బిలియన్ డాలర్లు విలువైన వస్తు, ఉత్పత్తులను కొనడం అనేది భారత్‌కు సమస్యే కాదని పీయూశ్ గోయల్ స్పష్టం చేశారు. వాస్తవానికి అది చాలా చిన్న సంఖ్య అని, అమెరికాకు రూ.1.81 కోట్ల కోట్ల (2 ట్రిలియన్ డాలర్లు) గిరాకీని అందించే సామర్థ్యం భారత ఆర్థిక వ్యవస్థకు ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఏటా వివిధ ప్రపంచ దేశాల నుంచి రూ.27.17 లక్షల కోట్లు (300 బిలియన్ డాలర్లు) విలువైన వస్తు, ఉత్పత్తులను భారత్ దిగుమతి చేసుకుంటోందని తెలిపారు. భారత్ నుంచి ఆయా దేశాలకు వెళ్తున్న ఈ ఆర్డర్ల విలువ రానున్న ఐదేళ్లలో రూ.1.81 కోట్ల కోట్ల (2 ట్రిలియన్ డాలర్లు)కు పెరుగుతుందని తాను అమెరికా వాణిజ్య శాఖ మంత్రి, అధికార వర్గాలకు వివరించానని ఆయన పేర్కొన్నారు. ఒకవేళ అమెరికా వస్తు, ఉత్పత్తులు సరైన ధరలకు లభిస్తే, ఈ ఆర్డర్లన్నీ దాని వైపుగా మళ్లుతాయని చెప్పానన్నారు.భారత్–అమెరికా మధ్య మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదిరింది. ఇరుదేశాలకు ప్రయోజనకరమైన ద్వైపాక్షిక వాణిజ్యఒప్పందం కోసం ఫ్రేమ్‌వర్క్‌ను ఏర్పాటు చేసినట్లు ఉమ్మడి ప్రకటనను విడుదల చేశాయి. ఈ ఒప్పందంలో భాగంగా అదనపు మార్కెట్ అవకాశాలను కల్పించడం, మరింత పటిష్ఠమైన 'సరఫరా' వ్యవస్థను నిర్మించడంపై దృష్టి సారించినట్లు చెప్పాయి. ఈ ఒప్పందంలో భాగంగా భారత ఉత్పత్తులపై ఉన్న 50 శాతం సుంకాన్ని 18 శాతానికి తగ్గిస్తున్నట్లు అమెరికా ప్రకటించింది. అలాగే తమ దేశం నుంచి 500 బిలియన్ డాలర్ల విలువైన దిగుమతులకు భారత్ అంగీకరించిందని తెలిపింది.

# గూండారాజ్యాన్ని మేం ఆమోదించం: సీజేఐ



**న్యూఢిల్లీ:** గూండారాజ్యం ఆమోదయోగ్యం కాదు అని చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. ఢిల్లీలోని తీస్ హజారీ కోర్టులో ఓ న్యాయవాదిపై జరిగిన దాడి కేసులో సుప్రీం ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ఆ న్యాయవాది దాఖలు చేసిన అత్యవసర పిటీషన్ పై సుప్రీంకోర్టు స్పందిస్తూ.. ఢిల్లీ హైకోర్టు చీఫ్ జస్టిస్‌ను ఆశ్రయించాలని కోరింది. ఫిబ్రవరి 7వ తేదీన తీస్ హజారీ కోర్టులో నిందితుడి తరపున వాదిస్తున్న లాయర్‌పై మరో వర్గానికి చెందిన లాయర్, అతని మనుషులు కోర్టులోనే దాడి చేశారు. జడ్జీ ముందునేగా ఆ అటాక్ జరిగింది. కోర్టులో అందరు ఉన్నప్పుడే ఈ ఘటన జరిగినట్లు ఆ న్యాయవాది తన పిటీషన్‌లో పేర్కొన్నారు.చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ, ఎన్వీ అంజారియాతో కూడిన ధర్మాసనం ఈ పిటీషన్‌పై స్పందిస్తూ.. జనవరి 7వ తేదీన జరిగిన ఘటన గురించి ఢిల్లీ హైకోర్టు సీజేకు ఇన్ఫార్మ్ చేశారా అని సుప్రీం ప్రశ్నించింది. ఢిల్లీ హైకోర్టు సీజేకు లేఖ రాసి, ఆ లేఖను తనకు కూడా పంపమని సుప్రీం సీజే అన్నారు. తొలుత హైకోర్టు చీఫ్ జస్టిస్ దీనిపై స్పందించాలన్నారు. అయితే పరిపాలనా విభాగం చర్యలు తీసుకుంటుదని సుప్రీం ధర్మాసనం వెల్లడించింది. ఇలాంటి గుండారాజ్యం తమకు ఆమోదయోగ్యం కాదు అని, అంటే ఇక్కడ చట్టం విఫలమైనట్లే అని పేర్కొన్నది. తమ పరిధిలో ఉన్న హైకోర్టుకు వెళ్లాలని కోర్టు చెప్పింది.

# లోక్‌సభలో హైడ్రామా స్పీకర్ ఓం బిర్లాపైనే అవిశ్వాస తీర్మానం



**న్యూఢిల్లీ:**దేశ రాజధానిలో బడ్జెట్ సమావేశాల వేడి రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. లోక్‌సభలో తమ గొంతు నొక్కేస్తున్నారని, ప్రతిపక్ష నేతలకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని ఆరోపిస్తూ.. స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టేందుకు విపక్ష 'ఇండి యా' కూటమి గట్టిగా యోచిస్తోంది. పార్లమెంటరీ చరిత్రలో స్పీకర్‌పైనే ఇలాంటి తీర్మానం తీసుకురావాలని చూడటం అత్యంత అరుదైన పరిణామం కాగా .. అంతా ఆసక్తిగా గమనిస్తు_న్నారు.విపక్షాల ప్రధాన ఆరోపణలు ఇవే..విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. సోమవారం ఉదయం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ భేటీలో టీఎంసీ, డీఎంకే, సమాజ్‌వాదీ పార్టీ, ఆర్జేడీ, శివసేన (యూబీటీ) వంటి ప్రధాన పక్షాలు పాల్గొన్నాయి. అయితే విపక్షాలు స్పీకర్‌పై మండిపడటానికి ప్రధానంగా మూడు కారణాలు కనిపిస్తున్నాయి. అందులో మొదటిది రాష్ట్రపతి ప్రసగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని మాట్లాడనివ్వకుండా స్పీకర్ అడ్డుకున్నారని విపక్షాలు ఆరోపిస్తున్నాయి.అంతేకాకుండా కాంగ్రెస్ ఎంపీలు, మహిళా నేతలను కించపరిచేలా మాట్లాడిన బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబేపై స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఆయన పట్ల పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని చెప్పుకొస్తున్నారు. ప్రతిపక్ష నేత ఖర్గేకు రాజ్యసభలో ప్రసంగించే అవకాశం దక్కక పోవడంతో విపక్షాలు సభ నుంచి వాకౌట్ చేశాయి. అటు లోక్ సభలోనూ విపక్షాల నిరసనలతో సభా కార్యకలాపాలు పదేపదే స్తంభిం చాయి. అవిశ్వాస తీర్మానం నిబంధనలు ఏమిటి?రాజ్యాంగంలోని ఆర్టికల్ 94(ఛ) ప్రకారం స్పీకర్‌ను తొలగించేందుకు తీర్మానం ప్రవేశ పెట్టవచ్చు. దీని కోసం కనీసం 14 రోజుల ముందు నోటీసు ఇవ్వాల్సి ఉంటుంది. లోక్‌సభలో ఈ తీర్మానాన్ని ప్రవేశ పెట్టాలంటే కనీసం 50 నుంచి 100 మంది ఎంపీల మద్దతు లేదా సంతకాలు అవసరం. ప్రస్తుతం విపక్షాలు ఆ సంతకాల సేకరణలో నిమగ్నమైనట్లు తెలుస్తోంది. దీనిపై కాంగ్రెస్ నేతలు స్పందిస్తూ.. "మా తదుపరి చర్యల కోసం వేచి చూడండి" అంటూ పరోక్షంగా ఈ వార్తను ధృవీకరించారు.ఒకవేళ తీర్మానం అమల్లోకి వస్తే..?ఒకవేళ ఈ తీర్మానం అమల్లోకి వస్తే.. అది బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వానికి నైతిక సంకటంగా మారుతుంది. అయితే లోక్‌సభలో ప్రభుత్వానికి మెజారిటీ ఉన్నందున ఈ తీర్మానం వీగిపోయే అవకాశం ఉన్నప్పటికీ.. రాజకీయంగా స్పీకర్ స్థానాన్ని వివాదాల్లోకి నెట్టడం ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని విపక్షాలు భావిస్తున్నాయి.

# రష్యా ఇంధనం కొనేందుకు ఇంకా ఆర్డర్ ఇవ్వని భారత రిఫైనరీలు



**న్యూఢిల్లీ:** భారత్‌కు చెందిన రిఫైనరీ సంస్థలు.. రష్యా నుంచి ఇంధన కొనుగోళ్లను దాదాపు ఆపేసినట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన ఓ కథనం ప్రముఖ మీడియా ఏజెన్సీలో ప్రచురితమైంది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్ పెట్రోలియం సంస్థలతో పాటు అతిపెద్ద రిఫైనరీ సంస్థ రిలయన్స్ ఇండస్ట్రీస్ కూడా రష్యా ఇంధనాన్ని కొనుగోలు చేసేందుకు ఆఫర్లు వెల్లడించడం లేదని తెలిసింది. మార్చి, ఏప్రిల్ నెలకు కావాల్సిన ఆయిల్ లోడింగ్‌కు చెందిన ఆర్డర్లు రాలేదని ఆ మీడియా కథనంలో వెల్లడైంది. అయితే ఐఓసీ, బీపీ, రిలయన్స్ సంస్థలు.. మార్చి నెలకు కొంత మేర ఆర్డర్ గతంలోనే చేసుకున్నా.. ఇతర ఇండియన్ కంపెనీలు మాత్రం తమ ఆర్డర్‌ను పూర్తిగా నిలిపివేసినట్లు తెలిసింది. తాజాగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో ట్రేడ్‌డీల్ కుదిరిన నేపథ్యంలో భారతీయ రిఫైనరీలు రష్యా నుంచి చమురును కొనడం ఆపేసిట్లు భావిస్తున్నారు. రష్యా నుంచి ఇంధన దిగుమతులు 38 నెలల కనిష్టానికి పడిపోయాయి. 2025 డిసెంబర్‌లో 2.7 బిలియన్ల డాలర్లు ఉన్నది. ఆయిల్ దిగుమతిపై భారత ప్రభుత్వం నేరుగా ఆదేశాలు ఇవ్వకున్నా.. కంపెనీలు మాత్రం కొత్తగా ఎటువంటి ఆర్డర్ పెట్టలేదని తెలుస్తున్నది.



## కటౌట్ అదిరింది భయ్యా డ్రాగన్ లుక్‌లో ఎన్టీఆర్ న్యూస్టైల్ చూసి ఫ్యాన్స్ ఫిదా

పాన్ ఇండియా స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. భారీ యాక్షన్ డ్రామాగా వస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. భారీ బడ్జెట్ యాక్షన్ డ్రామాగా వస్తున్న ఈ చిత్రంలో కన్నడ స్టార్ హీరోయిన్ రుక్మిణి వసంత్ కథానాయికగా నటిస్తుంది. ఆర్ఆర్ఆర్, దేవర తర్వాత ఎన్టీఆర్ నటిస్తోన్న ఈ సినిమా కోసం ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రశాంత్ నీల్ మార్క్ రా యాక్షన్ తో రాబోయే సినిమా పై దేశవ్యాప్తంగా భారీ హైప్ నెలకొంది. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నాయి.ఇదిలా ఉంటే.. తాజాగా ఎన్టీఆర్ కు సంబంధించి ఓ లేటెస్ట్ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరలవుతుంది. హైదరాబాద్ ఎయిర్ పోర్టులో కనిపించిన తారక్ లుక్ చూసి అభిమానులు ఫిదా అవుతున్నారు. స్లిమ్ ఫిట్ బాడీ, లాంగ్ బియర్డ్, చెవికి రింగ్, బ్లూ జీన్స్ విత్ హుడ్డీతో మరింత స్టైలిష్ గా కనిపిస్తున్నారు. ప్రస్తుతం తారక్ న్యూలుక్ చూసి డ్రాగన్ ఫైనల్ లుక్ ఇదే అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం ఎన్టీఆర్ న్యూలుక్ ఫోటోస్, వీడియోస్ తెగ వైరలవుతున్నాయి.ఓవైపు డ్రాగన్ షూటింగ్ వేగంగా జరుగుతుండగా.. ఈ సినిమా గురించి నిత్యం ఏదోక విషయం నెట్టింట వైరలవుతుంది. తాజాగా ఎన్టీఆర్ న్యూ వీడియో చూస్తుంటే డ్రాగన్ తాజా షెడ్యూల్ ను విదేశాల్లో ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. షూటింగ్ లొకేషన్ హైదరాబాద్ నుంచి జోర్డాన్ కు షిఫ్ట్ చేశారని సమాచారం.



## హీరో విశ్వక్‌సేన్‌కు బాలయ్య, ఎన్టీఆర్ వార్నింగ్

లైలా' డిజాస్టర్ తర్వాత మాస్ కా దాస్ విశ్వక్ సేన్ హీరోగా నటిస్తోన్న లేటెస్ట్ సినిమా ఫంకీ. జాతిరత్నాలు సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్న కేవీ అనుదీప్ ఈ మూవీకి దర్శకత్వం వహిస్తున్నాడు. డ్రాగన్ బ్యూటీ కాయదు లోహర్ ఈ మూవీలో హీరోయిన్ గా నటిస్తోంది. సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై నాగ వంశీ నిర్మిస్తోన్న ఈ సినిమా ఫిబ్రవరి 13న ప్రేక్షకుల ముందుకు రానుంది. సినిమా ప్రమోషన్లలో భాగంగా ఇప్పటికే ఈ మూవీ నుంచి రిలీజైన టీజర్లు, ట్రైలర్ ఆడియెన్స్ ను అమితంగా ఆకట్టుకుంటున్నాయి. రిలీజ్ డేట్ దగ్గరపడుతుండడంతో హీరో విశ్వక్ సేన్ కూడా విస్తృతంగా మూవీ ప్రమోషన్లు చేస్తున్నాడు. ఇందులో భాగంగా వరుసగా ఇంటర్వ్యూలు ఇస్తున్నాడు. ఈ సందర్భంగా తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్ గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకుంటున్నాడీ మాస్ హీరో. ఇదే క్రమంలో నందమూరి బాలకృష్ణ, ఎన్టీఆర్ తనకు ఒక విషయంలో వార్నింగ్ ఇచ్చినట్టు చెప్పుకొచ్చాడు విశ్వక్ సేన్.'నా గత సినిమా లైలా. నేను ఆ సినిమాలో లేడీ గెటప్ లో కనిపిస్తాను. నిజానికి, దర్శకుడు రామ్ నారాయణ ఈ సినిమా కథ చెప్పినప్పుడు కొత్తగా ఉంది, ఈ మధ్య కాలంలో ఎవరు చేయలేదు కదా నేను చేస్తే ఒక కొత్త ప్రయత్నం అవుతుందనుకున్నాను.కానీ ఫైనల్ గా సినిమా క్రింజ్ గా మారింది. ఆడియన్స్ అసలు ఈ సినిమా చూడటానికి కూడా ఇష్టపడలేదు. ఇక ఆ సినిమా బాలకృష్ణ, ఎన్టీఆర్ ఇద్దరూ ఫోన్ చేసి ఇంకోసారి ఇలాంటి ప్రయోగాలు చేయకు అంటూ గట్టిగా వార్నింగ్ ఇచ్చారు' అని చెప్పుకొచ్చాడు విశ్వక్ సేన్.

## సీరియల్లో అమాయకంగా నెట్టింట అరాచకంగా



ప్రస్తుతం సీరియల్ తారలకు హీరోహీరోయిన్లకు మించిన ఫాలోయింగ్ ఉందన్న సంగతి తెలిసిందే. నిత్యం రోటిన్ కథలతో ప్రేక్షకులను అలరిస్తున్న ముద్దుగుమ్మలు చాలా మంది ఉన్నారు. కానీ స్మాల్ స్క్రీన్ పై చీరకట్టులో ఎంతో అమాయకంగా కనిపించే అమ్మాయిలు.. నెట్టింట మాత్రం గ్లామర్ ఫోటోలతో రచ్చ చేస్తున్నారు. ఇంతకీ ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న హీరోయిన్ ఎవరో గుర్తుపట్టారా.. ?కొన్ని సంవత్సరాలుగా స్మాల్ స్క్రీన్ పై సీరియల్స్ ద్వారా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి కరుణ భూషణ్. అప్పట్లో ఆమెకు ఉన్న ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. సీరియల్స్ ద్వారా విపరీతమైన పాపులారిటీని సంపాదించుకుంది. కొన్ని సంవత్సరాలుగా స్మాల్ స్క్రీన్ పై సీరియల్స్ ద్వారా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి కరుణ భూషణ్. అప్పట్లో ఆమెకు ఉన్న ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. సీరియల్స్ ద్వారా విపరీతమైన పాపులారిటీని ఆహా సినిమాతో చైల్డ్ ఆర్టిస్టుగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఆమె..ఆ తర్వాత కాస్త గ్యాప్ తీసుకుని శంకర్ దాదా ఎంబీబీఎస్, కొంచెం ఇష్టం కొంచం కష్టం, నిన్నే ఇష్టపడ్డాను, కాటమరాయుడు వంటి చిత్రాల్లో నటించి ఇండస్ట్రీలో తనదైన ముద్ర వేసింది. ఆహా అడుగుపెట్టిన ఆమె..ఆ తర్వాత కాస్త గ్యాప్ తీసుకుని శంకర్ దాదా ఎంబీబీఎస్, కొంచెం ఇష్టం కొంచం కష్టం, నిన్నే ఇష్టపడ్డాను, కాటమరాయుడు వంటి చిత్రాల్లో నటించి ఇండస్ట్రీలో తనదైన ముద్ర వేసింది.అంతేకాదు.. బుల్లితెరపై మొగలిరేకులు సీరియల్ ద్వారా ఓవర్ నైట్ స్టార్ అయ్యింది. ఆ తర్వాత వైదేహి పరిణయం సీరియల్లోనూ కనిపించింది. తెలుగులో పలు సీరియల్స్ చేసింది. అభిషేకం సీరియల్లో కరుణ అందానికి, అభినయానికి ప్రేక్షకులు ఫిదా అయ్యారు. అంతేకాదు.. బుల్లితెరపై మొగలిరేకులు సీరియల్ ద్వారా ఓవర్ నైట్ స్టార్ అయ్యింది. ఆ తర్వాత వైదేహి పరిణయం సీరియల్లోనూ కనిపించింది. తెలుగులో పలు సీరియల్స్ చేసింది. అభిషేకం సీరియల్లో కరుణ అందానికి, అభినయానికి ప్రేక్షకులు ఫిదా అయ్యారు.అలాగే పాజిటివ్ పాత్రలతోనే కాకుండా వైదేహి పరిణయం సీరియల్లో నెగిటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో నటించి ఆకట్టుకుంది. కరుణ భూషణ్ ముగ్గురు పిల్లలకు తల్లి. సీరియల్స్ కు దూరంగా ఉన్న ఆమె సోషల్ మీడియాలో మాత్రం చాలా యాక్టివ్ గా ఉంటుంది. అలాగే పాజిటివ్ పాత్రలతోనే కాకుండా వైదేహి పరిణయం సీరియల్లో నెగిటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో నటించి ఆకట్టుకుంది. కరుణ భూషణ్ ముగ్గురు పిల్లలకు తల్లి. సీరియల్స్ కు దూరంగా ఉన్న ఆమె సోషల్ మీడియాలో మాత్రం చాలా యాక్టివ్ గా ఉంటుంది.తాజాగా చీరకట్టులో వర్షంలో తడుస్తూ ఫోటోషూట్ చేసింది కరుణ. ఈ ఫోటోస్ నెట్టింట షేర్ చేయగా.. క్షణాల్లోనే వైరలవుతున్నాయి. దాదాపు 20 సంవత్సరాలుగా సినీరంగంలో ఉన్నఈ బ్యూటీ..ీచెదరని అందంతో కట్టిపడేస్తుంది. తాజాగా చీరకట్టులో వర్షంలో తడుస్తూ ఫోటోషూట్ చేసింది కరుణ. ఈ ఫోటోస్ నెట్టింట షేర్ చేయగా.. క్షణాల్లోనే వైరలవుతున్నాయి. దాదాపు 20 సంవత్సరాలుగా సినీరంగంలో ఉన్నఈ బ్యూటీ.. ఇప్పటికీ చెక్కు చెదరని అందంతో కట్టిపడేస్తుంది.

## ఛాంపియన్ హిట్ జోష్‌లో యంగ్ హీరో



ఆ సినిమా ఫలితం ఎలా ఉన్నా, ఒక నటుడిగా ఆయనకు వంద మార్కులు పడ్డాయి. అయితే ఇప్పుడు ఆ హీరో తన రూట్ మార్చి పూర్తిస్థాయి యూత్ ఫుల్ ఎంటర్టైనర్ వైపు అడుగులు వేస్తున్నారు. టాలీవుడ్ లో సక్సెస్ ఫుల్ డైరెక్టర్ గా పేరున్న ఒక దర్శకుడు, అలాగే వరుస హిట్లతో దూసుకుపోతున్న ఒక బడా ప్రొడక్షన్ హౌస్ ఈ యంగ్ హీరోకు తోడవ్వబోతున్నాయి. ఈ ప్రాజెక్ట్ గనుక పట్టాలెక్కితే బాక్సాఫీస్ వద్ద రికార్డులు తిరగరాయడం ఖాయమని ఫ్యాన్స్ భావిస్తున్నారు. ఇంతకీ ఆ హీరో ఎవరు?టాలీవుడ్ సీనియర్ నటుడు శ్రీకాంత్ వారసుడిగా ఎంట్రీ ఇచ్చిన రోషన్ మేకా.. తన కెరీర్‌ను ఎంతో నెమ్మదిగా, ధృడంగా ముందుకు తీసుకెళ్తున్నారు. తాజాగా విడుదలైన 'చాంపియన్' సినిమా తర్వాత రోషన్‌కు అవకాశాలు క్యూ కడుతున్నాయి. ఒక కొత్త తెలుగు రొమాంటిక్ కామెడీ సినిమాలో హీరోగా నటించబోతున్నారని తెలుస్తోంది. ఈ సినిమా పూర్తిగా యువతరానికి నచ్చే ఒక స్వచ్ఛమైన ప్రేమకథతో సాగుతుందని టాలీవుడ్ సర్కిల్స్‌లో టాక్ వినిపిస్తోంది. సీరియస్ పాత్రల నుంచి లైట్ హార్టెడ్, యూత్‌ఫుల్ పాత్రల వైపు రోషన్ మారుతుండటం విశేషక్రేజీ ప్రాజెక్ట్..ఈ చిత్రానికి 'హిట్' సిరీస్‌తో తనకంటూ ఒక బ్రాండ్ క్రియేట్ చేసుకున్న దర్శకుడు శైలేష్ కొలను దర్శకత్వం వహించబోతున్నారు. క్రైమ్ థ్రిల్లర్స్ నుంచి విరామం తీసుకుని ఆయన మొదటిసారి ఒక లవ్ స్టోరీని టచ్ చేయబోతుండటం ఆసక్తిని కలిగిస్తోంది. ప్రముఖ నిర్మాత నాగ వంశీ తన సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ఈ ప్రాజెక్ట్‌ను అత్యంత భారీగా నిర్మించనున్నారు. ఇక ఈ సినిమాలో హీరోయిన్‌గా 'మిరాయ్' బ్యూటీ ప్రీతి ముఖుందన్ నటించనున్నారని సమాచారం. చాంపియన్ తర్వాత రోషన్ కెరీర్‌లో ఇది ఒక కీలకమైన మలుపు కానుంది.రోషన్ మేకా చివరిగా 'చాంపియన్' సినిమాలో హీరోగా కనిపించారు. ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహించిన ఈ పీరియడ్ డ్రామాలో అనస్వర రాజన్ హీరోయిన్ గా నటించింది. బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా ఆశించిన స్థాయిలో వసూళ్లు రాబట్టలేకపోయినా, రోషన్ నటనకు మాత్రం విమర్శకుల నుంచి ప్రశంసలు దక్కాయి. ఒక పీరియడ్ డ్రామాలో అంతటి ఇంటెన్స్ ఉన్న పాత్రను పోషించినందుకు రోషన్ ను అందరూ మెచ్చుకున్నారు.చాంపియన్ సినిమా తర్వాత రోషన్ ను పలువురు ప్రముఖ దర్శకులు సంప్రదిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇటీవల ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ రోషన్‌ను కలిసి అభినందించారట. దీంతో గీతా ఆర్ట్స్ బ్యానర్‌లో రోషన్ ఒక సినిమా చేసే అవకాశం ఉందనే చర్చ మొదలైంది. మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ప్రముఖ దర్శకుడు గౌతమ్ వాసుదేవ్ మీనన్ దాదాపు పదేళ్ల తర్వాత ఒక తెలుగు సినిమా ప్లాన్ చేస్తున్నారు.అందులో రోషన్‌ను హీరోగా తీసుకోవాలని ఆయన భావిస్తున్నారట. గౌతమ్ మీనన్ మార్కు రొమాంటిక్ మూవీలో రోషన్ నటిస్తే ఆయన ఇమేజ్ మరో స్థాయికి చేరుకోవడం ఖాయం. వరుస అవకాశాలతో రోషన్ మేకా ఇప్పుడు టాలీవుడ్ లో మోస్ట్ ప్రామిసింగ్ హీరోగా మారుతున్నారు. శైలేష్ కొలను సినిమాతో పాటు గౌతమ్ మీనన్ ప్రాజెక్ట్ కూడా ఓకే అయితే రోషన్? కెరీర్? గాడిలో పడినట్లే అంటున్నారు అభిమానులు...

## అప్పటికే సౌందర్య స్టార్ హీరోయిన్



దర్శకుడు దేవి ప్రసాద్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో దివంగత నటి సౌందర్య గురించి, అలాగే రమ్యకృష్ణ, నాగ్మా వంటి ఇతర సినీ తారలతో తనకున్న అనుభవాలను వివరించారు. సౌందర్యను తాను మొదటిసారి చూసిన అరుదైన సంఘటనతో పాటు, ఆమె నిరాడంబరమైన వ్యక్తిత్వం, వృత్తిపట్ల నిబద్ధత గురించి అనేక జ్ఞాపకాలను పంచుకున్నారు. దేవి ప్రసాద్ మాట్లాడుతూ.. శ్రీనివాస్ చక్రవర్తి, రాజశ్రీలతో కలిసి గ్యాంగ్ వార్ చిత్రం కోసం పామ్ గ్రూవ్ హోటల్‌లో కథా చర్చలు జరుగుతున్న సమయంలో ఇది జరిగింది. ఆ చిత్రం కోసం హరీష్ పక్కన ఒక హీరోయిన్ అవసరం పడింది. ఆ సమయంలో, దేవి ప్రసాద్ హోటల్‌లో ఒక పెళ్లి వేడుక జరుగుతుండగా, సోఫాలో తెల్లని చుడీదార్‌లో కూర్చున్న ఒక అమ్మాయిని చూశారు. ఆమె ఇన్నోసెంట్‌గా, భలే ఉందని శ్రీనివాస్ చక్రవర్తికి చెప్పగా, వారు కిందికి వచ్చేవరకు ఆ అమ్మాయి కనిపించలేదు. తర్వాత ఆమె తిరిగి వచ్చి సోఫాలో కూర్చోగా, శ్రీనివాస్ చక్రవర్తి ఆమెను "ఇట్రా" అని పిలిచారు. ఆ అమ్మాయి ఎవరో కాదు, శ్రీనివాస్ చక్రవర్తి స్వయంగా తన కుమార్తె అని పరిచయం చేశారు. అప్పటికే ఆమె కన్నడలో ఒక సినిమా చేసి, తెలుగులో మనవరాలి పెళ్లికి అగ్రిమెంట్ చేసుకోబోతోందని తెలిసింది. అలా సౌందర్య తెలుగు తెరకు పరిచయం అయ్యారు.

## ధురంధర్' సినిమాకు అదే పెద్ద మైనస్



సినిమానే ఊపిరిగా భావించే అతికొద్ది మంది చిత్ర నిర్మాతలలో హీరో ఆమీర్ ఖాన్ ఒకరు. మంచి సినిమాలు తీయడంతో పాటు, చిత్రనిర్మాతలకు మరిన్ని లాభాలు తీసుకురావడానికి ఆయన ఏదో ఒక ప్రణాళికతో ముందుకు వస్తూనే ఉన్నారు. ఇటీవల, తాను స్వయంగా నిర్మించి, నటించిన 'సితారే జమీన్ పర్' చిత్రాన్ని ఆుకి బదులుగా యూట్యూబ్‌లో విడుదల చేయడం ద్వారా ఆయన ఒక కొత్త ప్రయోగం చేశారు. ఆులకు ఎప్పుడూ వ్యతిరేకమైన ఆమీర్ ఖాన్ ఇప్పుడు భారతీయ సినిమాలు ఎక్కువ లాభాలు ఆర్జించకపోవడానికి గల కారణంపై తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కానీ కొంతమంది ఈ అభిప్రాయంతో పూర్తిగా ఏకీభవించడం లేదు.ఇటీవల ఒక ఇంటర్వ్యూలో ఆమీర్ ఖాన్ మాట్లాడుతూ, "భారతదేశంలో దాదాపు 9,000 నుండి 10,000 సినిమాహాళ్లు మాత్రమే ఉన్నాయి. భారతదేశం వంటి భారీ జనాభా ఉన్న దేశానికి ఇవి చాలా తక్కువ. చైనాలో దాదాపు లక్ష సినిమాహాళ్లు ఉన్నాయి. అమెరికాలో సినిమాహాళ్ల సంఖ్య కూడా చాలా ఎక్కువగా ఉంది. మన దేశంలో జనాభాకు సరిపడా సినిమాహాళ్లు లేవు. చైనాలో ఒక సినిమా విడుదలైనప్పుడు, అక్కడి మౌలిక సదుపాయాల కారణంగా, వేల కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతుంది. ధురంధర్ సినిమా 5,000 స్క్రీన్లలో విడుదలై 1,000 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. మనకు 15,000 స్క్రీన్లు అందుబాటులో ఉంటే, ఈ సినిమా కలెక్షన్లు ఎలా ఉండేవో ఒకసారి ఊహించుకోండి. మన దేశంలోని ఒక్క సినిమా హాల్ కూడా లేని ప్రాంతాలు చాలా ఉన్నాయి.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794